జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 22 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 294 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## మహాకుంభ్‌కు మోదీ..

- మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి
- ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న
- ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

## రంగం ఏదైనా విజయం

# భారతీయులదే

- వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు
- గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉంది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానం
- గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తాం
- దావోస్ సీఐఐ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు ఏపీ అనుకూలం
- దావోస్‌లో పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- అర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీమిత్తల్‌తో సీఎం చంద్రబాబు బృంధం భేటీ
- అనకాపల్లిలో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌కు అంగీకారం



**దావోస్**

వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. - మిగతా3లో

## తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు




**ఒంగోలు**

ఏపీలో నామినేటెడ్ పదవులు మళ్లీ తెరపైకి వచ్చాయి. నామినేటెడ్ పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ క్యాడర్ కూడ అదే తరహాలో త్వరగా పదవులను భర్తీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ దశలో సీఎం చంద్రబాబు తన నివాసంలో పార్టీ ప్రధాన నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అసలు చర్చ ఎలా సాగిందంటే..రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు కూడ ఆయా జిల్లాల అద్యక్షులను, మంత్రులను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను అభినందిస్తూ ట్వీట్ కూడ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1,00,52,598 దాటడం ఎంతో గర్వకారణమని, రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డుగా చంద్రబాబు అన్నారుకార్యకర్తల కష్టమే ఈ ఫలితం. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్థమానమై - మిగతా3లో



## టర్కీ అగ్నిప్రమాదం

- 66కు పెరిగిన మృతుల సంఖ్య
- క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది
- ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా

## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్
- డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి
- ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్
- ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది
- కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం

# పేదవాడికి స్వంత ఇల్లు కట్టిస్తాం

- మార్చిలో లక్ష ఇళ్ళు పూర్తిచేసి, లబ్దిదారులకు గృహప్రవేశాలకు ఇళ్ల తాళాలు అందిస్తాం
- ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేకపోయిన వైసీపీ
- మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారు
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి




**ఏలూరు/అమరావతి**

రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఔట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. - మిగతా3లో



## మాజీ మంత్రి బొత్సకు ఆ విషయం కూడా తెలియదా

- హోంమంత్రి అనిత విసుర్లు
- వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు
- అశ్లీలతకు తావివ్వలేదు
- సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదు

**విజయనగరం:**

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియవని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, శాసనసభ్యులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు. అశ్లీలతకు తావివ్వలేదని చెప్పారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదని... ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పలు మంత్రి పదవుల్లో - మిగతా3లో

# ఎయిర్ అంబులెన్స్, కార్... రెడీ




**ముంబై :** ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆటో రంగ కంపెనీలు అనేక కార్లు, స్కూటర్లు, సోలార్ ఈవీలను విడుదల చేశాయి. ఇంకా మరిన్ని కార్లను ప్రవేశపెట్టనున్నాయి. కానీ వీటన్నింటి మధ్య ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ సరళా ఏవియేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ ప్రోటోటైప్ జీరో ఎయిర్ టాక్సీని ప్రవేశపెట్టింది. దీనిపై అభిమానుల్లో చాలా చర్చ జరుగుతోంది. ఈ టాక్సీ ప్రత్యేకత ఏమిటో ఈ కథనంలో చూద్దాం.చెందిన సరళ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ టాక్సీ ని ఆవిష్కరించింది. ఈ టాక్సీ గంటకు 250 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. ఇది తక్కువ దూర ప్రయాణాలకు మాత్రమే అని కంపెనీ తెలిపింది. ఇది 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్టంగా 680 కిలోల భారాన్ని మోయగలదు.సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అడ్రియన్ ష్మిత్ మాట్లాడుతూ.. జీరో అనేది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు. భారతదేశంలో పట్టణ చలనశీలతను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను ఇది ప్రతిబింబిస్తుంది. దీని కారణంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలు తక్కువ దూరం ప్రయాణించడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు ప్రయాణించగలుగుతారు. 2028 నాటికి బెంగళూరులో ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందిసరళా ఏవియేషన్‌ను అక్టోబర్ 2023లో అడ్రియన్ ష్మిత్, రాకేష్ గావోంకర్, శివం చౌహాన్ స్థాపించారు. ఈ స్టార్టప్ ఇటీవల యాక్సెల్ నేతృత్వంలోని సిరీస్ ం నిధులలో 10 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ కూడా పాల్గొన్నారు. ఈ కంపెనీకి భారతదేశపు మొట్టమొదటి మహిళా పైలట్ సరళా ఠక్రాల్ పేరు పెట్టారు.బెంగళూరు తర్వాత ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా తమ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సరళ ఏవియేషన్ తెలిపింది. ఇది కాకుండా తక్షణ వైద్య సేవలను అందించడానికి కంపెనీ ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభిస్తుంది.

# వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




**న్యూఢిల్లీ :** మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది. సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

# మెగా ర్యాలీలతో హెరెత్తనున్న బీజేపీ ప్రచారం



**న్యూఢిల్లీ:** గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టర్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్, వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్‌గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది. బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్‌లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓటర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్‌లైన్‌లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్



ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాది ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాది ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓజీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.


## కంగనాకు కలిసి రాని కాలం

**ముంబై :** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటించిన.. ఎమర్జెన్సీ సినిమాను వివాదాలు వీడటం లేదు. సినిమా షూటింగ్ మొదలు విడుదలయ్యే వరకు అనేక ఆటంకాలను ఎదుర్కొన్న కంగనా.. మూవీ రిలీజ్ అయ్యాక కూడా నిరసనలను ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌లో పలు సిక్కు సంఘాలు ఎమర్జెన్సీ సినిమాను బ్యాన్ చేయాలని ఆందోళనకు దిగాయి.మాజీ ప్రధానమంత్రి ఇందిరా జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎమర్జెన్సీ సినిమా వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. బయోపిక్ మూవీని ప్రకటించినప్పటి నుంచి కాంగ్రెస్ అభ్యంతరం తెలుపుతూ వచ్చింది. సినిమా షూటింగ్ ముగిశాక సెన్సార్ సర్టిఫికెట్ కోసం కంగనా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. అన్ని అడ్డంకులను ఎదుర్కొన్న కంగనా సినిమాను రిలీజ్ చేశారు.ఎమర్జెన్సీ సినిమా రిలీజ్ అయ్యాక కూడా కంగనా నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలంటూ పంజాజ్‌లో ఆందోళనలు మిన్నంటాయి. పలు సిక్కు సంఘాలు థియేటర్ల ముందు ఆందోళనకు దిగాయి. అమృత్‌సర్‌లోని థియేటర్ల ముందు ఎస్జీపీసీ సభ్యులు నిరసనకు దిగారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని డిమాండ్ చేశారు సిక్కు సంఘాల నేతలు. పరిస్థితి చేయి దాటితే పంజాబ్ ప్రభుత్వానిదే బాధ్యత అంటూ అల్టిమేటం జారీ చేశారు. దీంతో థియేటర్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేసింది రాష్ట్రప్రభుత్వం.కంగనా రనౌత్ ఎంపీగా ఎన్నికయ్యాక కూడా ఇలాంటి సినిమాలు చేయడం సరికాదన్నారు సిక్కు సంఘాల నేతలు.

## సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

**కోల్ కత్తా :** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి జీవితఖైదు(మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని.. పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సీల్దా కోర్టు ఆదేశించింది.గత ఏడాది ఆగస్ట్9వ తేదీన కోల్‌కతా ఆర్‌జీకర్ ఆస్పత్రిలో దారుణం జరిగింది. జూనియర్ డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి చంపేశాడు ఉన్మాది సంజయ్‌రాయ్.. ఆగస్ట్ 10వ తేదీన సంజయ్‌రాయ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం చెలరేగింది. నవంబర్ 12న కోర్టు విచారణ ప్రారంభమైంది. పలుమార్లు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత సీల్దా కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్.. జనవరి 18న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చుతూ తీర్పును వెల్లడించారు. ఃఔా 64 సెక్షన్‌తో అత్యాచారం కేసు , ఃఔా సెక్షన్ 66 కింద అత్యాచారంతో చనిపోవడానికి కారకుడయ్యాడని కేసు, ఃఔా 103(1) సెక్షన్‌తో హత్య కేసు కింద సంజయ్‌రాయ్‌ను దోషిగా నిర్ధారించింది కోర్టు.. నేరం జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.కోర్టులో వాదనలు సందర్భంగా నిందితుడికి ఉరి శిక్ష విధించాలని అఃఎ వాదించింది. భారత్ న్యాయ సంహిత సెక్షన్ 64, 66, 103(1) ప్రకారం దోషిగా తేలిన సంజయ్‌రాయ్‌కి ఉరే సరని వెర్షన్ వినిపించింది. అటు.. ఈ కేసులో తీర్పునకు ముందు సంజయ్‌రాయ్ తన వాదన చెప్పుకున్నాడు. విచారణ సమయంలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టుకు చెప్పాడు. ఎలాంటి కారణం లేకుండా తనపై అభియోగాలు మోపారని, బలవంతంగా పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని అన్నాడు. తాను రుద్రాక్షమాల ధరిస్తానని చెప్పాడు.. తాను తప్పు చేసి ఉంటే, రుద్రాక్ష పూసలు తెగిపోయి ఉండాలని కానీ అలా జరగలేదని అన్నాడు. తాను ఎలాంటి తప్పు చేయలేదని సంజయ్ రాయ్ బుకాయించాడు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. దోషికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

## మహాకుంభ్‌కు మోదీ..




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**కీలకమైన నాలుగు పవిత్ర స్నానాలు**

మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## టర్కీ అగ్నిప్రమాదం



టర్కీ లోని స్కీ రిసార్టు హెూటల్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 66కు పెరిగింది. క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది. బోలో ప్రావిన్స్‌లోని గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో ఈ ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హెూటల్‌లో తెల్లవారుజామున 3.30 గంటలకు అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో హెూటల్లో కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందరూ నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు. హెూటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. హెూటల్‌కు చెందిన రూఫ్‌తోపాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీ రిసార్టు ఉన్నది. కాగా స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హెూటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

# రంగం ఏదైనా విజయం భారతీయులదే

-మొదటిపేజీ తరువాయి

సరైన సమయంలో సరైన ప్రధాని :"25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు." అని చంద్రబాబు అన్నారు. నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.



### పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు ఏపీ అనుకూలం

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్‌తో కూడిన బృందం ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు పెట్టుబడులకు లోకేశ్ ఆహ్వానించారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని తెలిపారు. ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వ మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని లోకేశ్ వివరించారు. భావనపాడు%-%మూలపేట ప్రాంతం తయారీ, ఆర్‌అండ్‌డీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అసమానమైన అవకాశాలు కలిగి ఉందని లోకేశ్ చెప్పారు. హెచ్‌పీసీఎల్%-%మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 ఎగి సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. 2 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం లక్ష్మీమిత్తల్ మాట్లాడుతూ ఆర్సెలార్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటు ప్రక్రియను ఏపీలో ప్రారంభించామని గుర్తుచేశారు. అనకాపల్లి సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారత్‌లో గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం ఉన్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు అనకాపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్‌కు నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల ఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అనకాపల్లిలో ఏర్పాటయ్యే ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు అన్నారు. అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా అది నిలుస్తుందని చెప్పారు. లక్ష్మీ మిత్తల్‌తో భేటీ అనంతరం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. లక్ష్మీమిత్తల్, సీఈవో ఆదిత్య మిత్తల్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌కు వారు అంగీకారం తెలిపారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాల్ లాబీలో నెట్ వర్కింగ్ డిన్నర్‌కు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు పాల్గొని పారిశ్రామిక వేత్తలతో చర్చించారు.

## మాజీ మంత్రి బొత్సకు ఆ విషయం కూడా తెలియదా..



-మొదటిపేజీ తరువాయి

కొనసాగిన బొత్సకు ముద్దాయికి, సాక్షికి తేడా తెలియకపోవటం బాధాకరమని చెప్పారు. రామతీర్థంలోని రాముని విగ్రహ ధ్వంసం కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తికి సహకరిస్తే బొత్స వ్యాఖ్యల్లో వారి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. కోటి సభ్యత్వాల స్ఫూర్తితో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. టీడీపీకి బలం, బలగం కార్యకర్తలేనని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు

-మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం వర్థిల్లుతోందని, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేష్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు.అయితే ఏపీ కేబినెట్ భేటీ అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ మంత్రులు, ఎంపీలు, జోనల్ కోఆర్డినేటర్లతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 7 నెలల పాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, మెంబర్‌షిప్ కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా స్పందన వంటి అంశాలపై నేతలతో చర్చించారు. అలాగే నామినేటెడ్ పదవుల భర్తీపై సైతం సుధీర్ఘ చర్చ సాగింది.సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని, పార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదంటూ చంద్రబాబు హామీ ఇచ్చారట. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు కార్యకర్తలను సమన్వయం చేసుకునే దిశగా కార్యాచరణ తయారీకి కూడ సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లే విధంగా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తుండగా, ఆశావాహుల్లో మళ్లీ ఆశలు పుంజుకున్నాయి. అంతేకాకుండా జనసేన పార్టీలో సైతం నామినేటెడ్ పదవులు ఆశించేవారు కూడ తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

## జగన్ జన్నాల్లోకి వచ్చేది ఎప్పుడు

**నెల్లూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ జనవరి మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానంటూ ఆర్భాటంగా ప్రకటించారు. కానీ ఇంత వరకూ జగన్ దానికి సంబంధించిన అప్ డేట్ ఇవ్వలేదు. జగన్ ఇంకా లండన్ లోనే ఉన్నారు. ఆయన వచ్చి ఎప్పుడు జిల్లాల పర్యటనలు చేస్తారన్న దానిపై నేతలకు కూడా క్లారిటీ లేదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు దాటుతుంది. అయితే ఈ ఎనిమిది నెలల కాలంలో కీలక నేతలు పార్టీని వీడి పోయారు. జగన్ బాగా నమ్మి దగ్గర తీసిన వ్యక్తులే దూరమయ్యారు. బాలినేని శ్రీనివాసులురెడ్డి, సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య ఇలా ఒక్కరేమిటి నిన్నటి నిన్న పార్టీ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డి కూడా పార్టీని వీడారు.. జగన్ తాడేపల్లి ఇంట్లోనో, బెంగళూరులోనో ఉంటే ఇక నేతలు మిగలరన్నది పార్టీ నేతల అభిప్రాయం. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అనేక మంది నేతలు వెళ్లిపోతున్నా వారిని పట్టించుకోలేదు. అవంతి శ్రీనివాసరావు, ఆళ్లనాని, గ్రంధి శ్రీనివాస్ లు పార్టీని వదిలి వెళుతున్నా పట్టించుకోలేదు. తర్వాత నేతలకు తాను అవకాశం ఇవ్వాలని జగన్ భావించి ఉండవచ్చు. కానీ ఆ స్థాయి నేతలు వైసీపీకి ఎంత మేరకు దొరుకుతారన్నది ఇప్పుడు ప్రశ్న. జనంలో లేకుండా ఇంట్లోనో, కార్యాలయంలోనో కూర్చుంటే క్యాడర్ లో ఎలాంటి ధైర్యం ఉండదు. వారు కూడా ఇప్పటికే డీలా పడిపోయారు. నేతలే వెళ్లిపోతుంటే ఇక కార్యకర్తలు బయటకు వచ్చి ఆందోళన కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటారన్న ప్రశ్నకు అధినేత నుంచి సమాధానం లేదు. జిల్లా నేతలతో సమావేశాలను తాడేపల్లి పార్టీ ఆఫీసులో పెట్టి తాను జనవరి మూడోవారంలో జిల్లాల పర్యటన చేస్తానని ప్రకటించడంతో ఎక్కువ మంది ఆశలు పెట్టుకున్నారు. జనంలో ఉంటే కొంత పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే పార్టీలో ఉన్న నేతలు కూడా యాక్టివ్ గా లేరు. ఎవరో ఒకరిద్దరు మినహా నేతలందరూ దాదాపు మౌనంగానే ఉన్నారు. వారందరూ యాక్టివ్ కావాలంటే తిరిగి తమ పార్టీ అధినేత జగన్ జనంలోకి రావడమే పరిష్కారం అని క్యాడర్ భావిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఎనిమిది నెలలు కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పడంలో వైసీపీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది వైసీపీ సోషల్ మీడియా సయితం పూర్తిగా సైలెంట్ అయిపోయింది. ఇటు మీడియా మద్దతు లేక, జగన్ జనంలోకి రాక పార్టీ ఎలా బలోపేతం అవుతుందని కొందరు సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నారు. జనవరి మూడో వారంలో వస్తానని ప్రకటించడం ఎందుకు? తర్వాత

# 116పేదవాడికి స్వంత ఇల్లు కట్టిస్తాం

-మొదటిపేజీ తరువాయి

మార్చ్ లోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్దిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టనున్నారన్నారు. పోణంగి లేఔట్ లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. లేఔట్ లో పనుల నిమిత్తం ఇసుక కొరత లేకుండా వారం రోజుల్లో లేఔట్ లో స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికిపైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తిచేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు.ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచే అంశాన్ని, అదే విధంగా ఎస్.సి., ఎస్టీలకు గృహ నిర్మాణానికి 50 వేలు, 75 వేల రూపాయలు అదనంగా అందించే విషయాన్నీ ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026, డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేనియెడల గృహ మంజూరు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు తమ గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి తెలిపారు.





### రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేకపోయిన వైసీపీ : మంత్రి కొలుసు పార్థసారథి

వైసీపీ హయాంలో ఆ పార్టీకి 21 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి ఒక్క మేలు చేయలేక పోయారని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసి సొంత ప్రయోజనాల కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టారని మంగళవారం మీడియా సమావేశంలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కూటమి ప్రభుత్వం అద్భుత విజయాలు సాధించిందని వెల్లడించారు. ముఖ్యంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడేందుకు కేంద్రం రూ. 11 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆంధ్రు పోరాటంతో ఏర్పడిన విశాఖ ఉక్కు , దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ, ప్లాంట్ కార్మికుల సుదీర్ఘ పోరాటాలు ఫలించాయని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పూర్తికి కేంద్రంలోని ఎన్టీయే అన్ని విధాలా సిద్ధంగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు.

# సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్న సౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది-ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు, రాజస్థాన్ కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలస వస్తున్నారు. ఇక్కడున్న జనాభా గ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు.భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్ తో చాలా మంది ఉంటున్నారు. ఇవాళ్టి రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది. ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు. ఈ రోజుల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మందిని కనేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. ఎందుకంటే ఆ స్థాయి ఖర్చులను భరించే స్తోమత ఉండడం లేదు. కానీ ఇది దేశానికే అందులోనూ సౌత్ ఇండియాకు పెద్ద ఎత్తున నష్టం కలిగించే పరిణామంగా మారుతోందిజనాభా పెరుగుదల విషయంలో ఇప్పుడు కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశం ఉంది. ఆ ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులు ఉండబోతున్నాయి. దాంతో దేశానికి ఎక్కువ సంపాదించి పెడుతున్న దక్షిణాది రాష్ట్రాలైనా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక విపరీతంగా నష్టపోయే ముప్పు ఎదుర్కొంటున్నాయి. అందుకే జనాభా పెంచాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. మరోవైపు జనాభా ప్రకారం కాకుండా రాష్ట్రాల పన్నుల వాటా ఆధారంగా నిధుల డిస్ట్రిబ్యూషన్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు.

## సంపాదకీయం

# గెలుపోటముల సమ్మిళితమే ట్రంప్

రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త, మీడియా పర్సనాలిటీ, రచయిత అయిన డొనాల్డ్ జాన్ ట్రంప్ జీవితం ఆద్యంతం జయాపజయాల సమ్మిళితం. పడిన ప్రతి సారి నూతనోత్తేజంతో ఆకాశమంత ఎత్తు ఎగిరే విచిత్ర, వివాదాస్పద తత్వం ట్రంప్‌ది. 70వ ఏట 2017–21 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా సేవలు అందించిన డొనాల్డ్ ట్రంప్, నేడు తన 78 ఏండ్ల వయస్సులో రెండవ సారి అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అత్యంత వయస్సు కలిగిన యూఎస్ అధ్యక్షుడిగా రికార్డు నెలకొల్పుతూ తన ప్రజాదరణతో పాటు ప్రత్యేకతను చాటుకున్నారు. ఫ్రెడ్రిక్ క్రిస్ట్ (ఫ్రెడ్) ట్రంప్–మేరీ అన్నేమాక్‌లియార్డ్ ట్రంప్ దంపతులకు 14 జూన్ 1946న న్యూయార్క్ క్వీన్స్‌లో మధ్య తరగతి కుటుంబంలో ఐదుగురి సంతానంలో 4వ సంతానంగా (మెరిసాన్నే, ఫ్రెఢ జూనియర్, ఎలిజబెత్, రాబర్ట్) జన్మించారు. తండ్రి 'ఫెడ్ ట్రంప్' రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పేరు గడించారు. బాల్యంలో డొనాల్డ్ ప్రవర్తన విచిత్రంగా, సమస్యాత్మకంగా ఉండేది. అతి చురుకుదనంతో కీవ్–ఫారెస్ట్/సందేహం స్కూల్–మ్యాన్‌హట్టన్ పాఠశాల్లో ఇతరులతో ఇమడడం కష్టంగా ఉండేది. డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తనకు విసిగిపోయిన తండ్రి ఫ్రెడ్ ట్రంప్ మరో మార్గం దొరక్క డొనాల్డ్ ట్రంప్ క్రమశిక్షణారాహిత్యాన్ని గాడిలో పెట్టడానికి న్యూయార్క్ మిలటరీ అకాడమీలో చేర్పించారు. మిలటరీ అకాడమీలో క్రమశిక్షణను మెరుగుపరుచుకొని విద్యార్థి నాయకుడిగా, క్రీడాకారుడిగా పేరు తెచ్చుకున్నాడు. తన మోకాలి ఎముకల సమస్యతో వియత్నాం యుద్ధంలో పాల్గొనడానికి అర్హత కోల్పోయారు. పాఠశాల విద్య తర్వాత పోర్డమ్ యూనివర్సిటీ, పెన్సిల్‌వేనియా యూనివర్సిటీల్లో చదివి 1968లోఎకనమిక్స్ బాచిలర్స్ డిగ్రీ పొందారు.డిగ్రీ అనంతరం తండ్రి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చేరి మెలకువలు నేర్చుకొని, మాన్‌హట్టన్ ప్రాంతంలో తనదైన శైలిలో ఆకాశహర్మ్యాలు నిర్మించి మంచి రియల్ ఎస్టేట్ డెవలప్పర్‌గా పేరు గడించారు. అనతి కాలంలోనే న్యూయార్క్ సిటీలో సర్వాంగ సుందరంగా గ్రాండ్ హయత్ హోటల్, ట్రంప్ టవర్స్, ట్రంప్ వరల్డ్ టవర్, ట్రంప్ ఇంటర్నేషనల్ లాంటి అనేక ఆకాశహర్మ్యాలను విజయవంతంగా నిర్మించి తనదైన ముద్ర వేశారు. "శ్వేత జాతి అమెరికన్లకు మాత్రమే" పరిమితం అంటూ సంపన్నులకు విలాసవంతమైన గృహాలను నిర్మించి వివాదస్పదంగా మారారు. 2003–15 మధ్య ట్రంప్ నిర్వహించిన "ది అప్రెంటిస్", "ది సెలబ్రిటీ అప్రెంటిస్" అనే రెండు టివీ రియాలిటీ షోల ద్వారా తన కంపెనీలో ఉద్యోగాల ఎంపిక కార్యక్రమం విజయవంతంగా నడిపి అందరు అమెరికన్ల ఆదరణను పొందారు. గృహ సముదాయాలు, ఆకాశహర్మ్యాలు, హోటల్స్, క్యాసినోలు, గోల్ఫ్ కోర్సులు, అందాల పోటీలు(మిస్ యూఎస్ఏ, మిస్ టీన్ యూఎస్ఏ), పలు బ్రాండెడ్ ఉత్పత్తుల రంగాలతో తన "ట్రంప్ ఆర్గనైజేషన్స్" బ్రాండ్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, అత్యంత సంపన్నుడిగా ఖ్యాతి గడిస్తూ విలాసవంచమైన జీవితాన్ని గడిపారు, నేడు గడుపుతున్నారు. తన సోదరుడు జూనియర్ ఫ్రెడ్ తాగుబోతుగా మారి అకాల మరణం చెందడంతో చలించిన డొనాల్డ్ ట్రంప్ తన జీవితాంతం ఆల్కహాల్, పొగ తాగనని ప్రతినబూనారు. డొనాల్డ్ ట్రంప్ సహ–రచయితగా "ది ఆర్ట్ ఆఫ్ ది డీల్", "థింక్ లైక్ ఏ చాంపియన్", "ది ఆర్ట్ ఆఫ్ ది కమింగ్ బ్యాక్" లాంటి పుస్తకాలు రచించారు. తన వ్యాపార జీవితంలో పలు మార్లు తన కంపెనీలు దివాళా తీయడం, అధిక నష్టాలపాలు కావడం, ఆర్థికంగా చితికిపోవడం, బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరించడం, పన్నుల ఎగవేత, నిధుల దుర్వినియోగం లాంటి పలు కష్టనష్టాలను దాటుకుంటూ పడిన చోటే లేచి నిలబడి తన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిలదొక్కుకున్నారు. 2015లో తన వ్యక్తిగత అకడమిక్ వివరాలను బహిర్గతం చేయవద్దంటూ తాను చదివిన పాఠశాలలు, కాలేజీ బోర్డులను హెచ్చరించడం కూడా ట్రంప్‌కే చెల్లింది. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001–09 మధ్య డెమెక్రాటిక్ పార్టీలో, 2011–12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పనిచేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత దోరిణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. ముగ్గురు భార్యలతో (ఇవానా జెలినికోవా(1977–90), మర్లా మాపిల్స్(1990–99), మెలానియా నాస్(2005 నుంచి నేటి వరకు) సంసారం చేసిన ట్రంప్‌కు ఐదుగురు (డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్, టఫెనీ, మరియానె బారాన్) సంతానం ఉన్నారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ 2.0 అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలని 78 ఏండ్ల టెంపర్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# విశాఖ ప్యాకేజీ తాత్కాలిక ఉపశమనమే!



కేంద్ర ప్రభుత్వ "క్యానెబిట్ కమిటీ ఆన్ ఎకనామిక్ ఎఫైర్స్" (సి.సి.ఇ.ఎ) ప్రధాన మంత్రి మోడీ అధ్యక్షతన జనవరి 17న జరిగిన సమావేశంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ రివైవల్ ప్యాకేజీ కోసం రూ.11,440 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. ఎన్‌డిఎ ప్రభుత్వం 6 నెలలు కష్టపడి ఉక్కు సంకల్పంతో సాధించిన ఘన విజయంగా రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వ అధినేతలు ప్రకటించారు. విశాఖ స్టీల్‌ను 100 శాతం ప్రైవేటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సుమారు గత నాలుగు సంవత్సరాల కాలంలో.. రాష్ట్ర ప్రజల మద్దతుతో కార్మిక వర్గం నిరంతర పోరాట ఫలితంగానే ఈ ప్యాకేజీ సాధ్యమైంది. స్టీల్ కార్మికులు, ప్రజలు పోరాడి సాధించుకున్న ప్యాకేజీ ఇది. ఈ ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం దేనికి ఖర్చు పెడుతుందో ముందు ముందు చూడాలి. అయితే ఈ ప్యాకేజీ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఈ ప్యాకేజీని అందరూ ఆహ్వానిస్తున్నారు. అయితే ప్లాంటుకు ముఖ్యం స్వంత గనులు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,440 కోట్లలో రూ.1140 కోట్లు షేర్ ధనానికి అసలు, వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలి. ఈక్విటీగా కేటాయించిన రూ.10,300 కోట్లలో ఇప్పటికే రూ.1200 కోట్లు విశాఖ స్టీల్‌కు వినియోగించారు. కార్మికుల పి.ఎఫ్, జీతాలకు ఇందులో రూ. 1000 కోట్ల బకాయిలు చెల్లించాలి. 2025 ఆగస్టు నాటికి మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడిపి పూర్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పూర్తి ఉత్పత్తి సాధించడానికి సాలీనా రూ.18 వేల కోట్లు ముడి ఖనిజాలకు ఇప్పటి రేట్ల ప్రకారం ఖర్చు అవుతుంది. రెండు సంవత్సరాలలోనైనా 100 శాతం సామర్థ్యం సాధించడానికి ఇప్పుడు కేటాయించిన నిధులు ఏ మూలకూ సరిపోవు. కేవలం 7 లక్షల టన్నుల సామర్థ్యం వున్న కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ప్లాంట్‌కు రూ.18 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. ఇద్దరు ఎంపీలతో కర్ణాటక రూ.18 వేల కోట్లు సాధించినా అక్కడ ఇంత ఆర్భాటం చేయలేకపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్పగా ప్రచారం చేయడం సంకీర్ణ ప్రభుత్వ ఘనత. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం అమ్మాలని నిర్ణయించిన 2021–22 సంవత్సరంలో కూడా విశాఖ స్టీల్ రూ.913 కోట్లు నికర లాభాలార్జించింది. రూ.28,215 కోట్లు అత్యధికంగా టర్నోవర్ పొందింది. గత మూడు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం, అదాని పోర్టులు ఉత్పత్తిని అడ్డుకుని విశాఖ స్టీల్‌ను నష్టాల్లోకి నెట్టాయి. విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి నిజాయితీతో కేంద్ర ప్రభుత్వం నిలబడితే ఈ నష్టాలు విశాఖ స్టీల్‌కు లెక్కలోకి రావు. 1991 నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక్క కోటి రూపాయలు కూడా విశాఖ స్టీల్‌కు కేటాయించక పోయినా స్వంత లాభాలతో రూ. 22 వేల కోట్లు వెచ్చించి 73 లక్షల టన్నుల సామర్థ్యానికి చేరింది. భారీ స్టీల్ ప్లాంట్లకు ముడి ఖనిజమే ప్రధాన పెట్టుబడి. ముడి ఖనిజాల్లో ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్ ప్రధానమైనవి. 2000 సంవత్సరం నుంచి ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2000 సంవత్సరంలో మార్కెట్‌లో టన్ను ఇనుప ఖనిజం రూ. 500 ఉంటే నేడు టన్ను 6000 నుండి 8000 రూపాయల వరకు ఎగబాకింది. కోకింగ్ కోల్ మన దేశంలో లభ్యం కాదు. విదేశాల నుండి దిగుమతి చేసుకుంటాం. 2018లో 48 డాలర్లు ఉన్న కోకింగ్ కోల్ ధర నేడు టన్ను 240 డాలర్లకు పెరిగింది. ప్రపంచంలో పుష్కలంగా ఇనుప ఖనిజం లభించే దేశాలలో భారతదేశం ఒకటి. కేంద్ర ప్రభుత్వం మన దేశంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ రంగ స్టీల్ ప్లాంట్లకు ఇనుప ఖనిజం 100 సంవత్సరాలకు సరిపడా కేటాయించింది. టాటా, భిలాయ్, బొకారో, దుర్గాపూర్, రూర్కెలా వంటి స్టీల్ ప్లాంట్లు అన్నింటికీ ముడి ఖనిజం సమృద్ధిగా వుంది. వారితో విశాఖ స్టీల్ పోటీ పడాలి. మార్కెట్‌లో అన్ని స్టీల్‌ప్లాంట్ల అమ్మకాల రేట్లు ఒక్కటే. మైన్స్ అండ్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ చట్టం 1957 సెక్షన్ 17(1)(బి) ప్రకారం ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటికి ముడి ఖనిజం గనులు కేటాయించాలని ముడి ఖనిజం గనుల చట్టంలో స్పష్టంగా వుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు స్వంత గనుల కేటాయింపు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణ సమయంలో 1985లో విడుదల చేసిన డి.పి.ఆర్ ప్రకారం ఎన్.ఎమ్.డి.సి (నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్), బైలదిలా లోని నాలుగు, ఐదు బ్లాకుల్లో స్వంత గనులు విశాఖ స్టీల్‌కు కేటాయించాలి. ప్రభుత్వ రంగంలో 1990లో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కావాలనే, ప్రైవేటు చేయడానికే కేంద్ర ప్రభుత్వాలు స్వంత గనులు కేటాయించలేదు. స్వంత గనులు కేటాయిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ బలపడుతుంది. స్టీల్ రంగంలో విశాఖ స్టీల్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది. పాలకులు వారి ఇష్టం వచ్చిన ప్రైవేటు కంపెనీలకు విశాఖ స్టీల్‌ను కారుచౌకగా కట్టబెట్టాలనే దురుద్దేశంతోనే విశాఖ స్టీల్‌కు నేటికీ స్వంత గనులు కేటాయించడానికి నిరాకరిస్తున్నారు. కనీసం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయాలన్న కార్మికుల డిమాండ్‌ను బి.జె.పి పాలకులు ఖాతరు చేయడంలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోకెల్లా సముద్ర తీరంలో 20 వేల ఎకరాల స్వంత భూములలో ఏర్పడిన ఏకైక భారీ స్టీల్ ప్లాంట్. నవరత్న గుర్తింపు పొందిన ఏకైక స్టీల్ ప్లాంట్ కూడా ఇదే. బంగారు బాతు లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాజేయడానికి కార్పొరేట్లు పోటీ పడుతున్నారు. వాటిని ప్రతిఘటించి విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా విశాల ఐక్య ఉద్యమం సాగించాలి. కార్మికుల పోరాటం, ప్రజల సంఘీభావం పరిఢవిల్లాలి.

# ధీరోదాత్తుడు రామానందతీర్థ



స్వామి రామానంద తీర్థ.

స్వామి రామానంద తీర్థ (అక్టోబర్ 3, 1903 – జనవరి 22, 1972) స్వాతంత్ర్య సమర యోధుడు, హైదరాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడిన మహా నాయకుడు, భారత పార్లమెంట్ సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త. ఆయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి. 1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింద్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఆయన తండ్రి సన్యాసం స్వీకరించటంతో బంధువుల ఔదార్యంతో తన విద్యాభ్యాసాన్ని సాగించ వలసి వచ్చింది. లోకమాన్య బాల గంగాధర తిలక్‌ను ఈయన ఆదర్శంగా తీసుకున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండి పోయిన ధీరోధాత్తుడు ఆయన. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని బడికి గాంధీ టోపి వేసుకుని వెళ్ళి తన నిరసన తెలిపి కొంత కాలం చదువుకు సెలవిచ్చారు. తరవాత పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టా పొందారు. కొంత కాలం ప్రసిద్ధ కార్మిక నాయకుడు ఎన్ ఎం జోషి కార్మికోద్యమంలో పాల్గొన్నారు. 1926 లో ఢిల్లీలో ఉండగా పాక్షిక పక్షవాతానికి గురై కొంత కాలానికి కోలుకున్నాడు. తన ఆరోగ్య పరిమితి దృష్ట్యా జోషి అనుమతితో కార్మికోద్యమానికి స్వస్తి చెప్పి ఒస్మనాబాద్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడిగా చేరారు. ఈ దరిమిలా హైదరాబాదు రాష్ట్రంలో హిందువులపై జరుపుతున్న దుశ్చర్యలు, ఆంక్షల గురించి తెలుసుకున్నారు. అప్పటి ప్రభుత్వం, హిందూ ఉన్నత పాఠశాల స్థాపనకు నిరాకరించింది. ఐతే ఓ లొసుగును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలను విస్తరించి ఉన్నత పాఠశాల నెలకొల్పాడు. ఆ స్కూల్ ప్రప్రథమ ప్రధానోపాధ్యాయుడిగా రామానంద తీర్థను నియమించడం జరిగింది. హిప్పర్గి పాఠశాల ప్రధానోపాధ్యాయుడై, ఆరు సంవత్సరాల పాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని 1932లో స్వామి నారాయణ అనే గురువు ఆయనకు 'విద్వత్ సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. నిజాం సంస్థానంలో ఆనాడు ఎవరూ పాలనా సంస్కరణల్ని కోరినా నవాబులు దానిని మతపరమైన అంశంగా చిత్రీకరించే వారు. దాంతో మత ప్రమేయం లేని ఒక రాజకీయ సంస్థ ఆవిర్భావం ఆవశ్యకమైంది. ఆ అవసరాన్ని తీరుస్తూ వెలిసిందే 'హైదరా బాద్ స్టేట్ కాంగ్రెస్. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అవసరాన్ని తొలిసారి గుర్తించింది స్వామి రామానంద తీర్థ. ఆయనే సంస్థ స్థాపనకు ప్రధాన కారకుడు. 1938, సెప్టెంబర్ 8న ఒక మహాజన సభ సమావేశాన్ని జరిపి అందులో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కానీ, ఈ సమావేశ ముందు రోజు 1938, సెప్టెంబర్ 8న అప్పటి హైదరాబాద్, ప్రధాని సర్ అక్బర్ హైదర్ ఈ సంస్థను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ సందర్శన చేశారు. అలా హైదరాబాద్ సంస్థానంలోనే కాదు... బహుశా దేశంలోనే ఆవిర్భావానికి ముందే నిషేధానికి గురైన సంస్థగా హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నిలిచింది. బూర్గుల రామకృష్ణా రావు హైదరాబాద్ స్టేట్ స్టేట్ కాం కాంగ్రెస్ మత సంస్థ కాదని ప్రభుత్వానికి తెలియజేస్తూ చర్చలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అహింసాయుత సత్యాగ్రహం ద్వారా మాత్రమే నిషేధాజ్ఞల్ని తొలిగింప చేసు కోవాలని కాంగ్రెస్ ప్రతినిధులు భావించారు. 1938 అక్టోబర్ లో సత్యాగ్రహం ప్రారంభమైంది. ఆ సంవత్సరం అక్టోబర్ 24న రావి నారాయణరెడ్డి, రామకృష్ణ దూత్, జనార్ధనరావు దేశాయ్, గోవిందరావు నానక్ కలిసి స్వామి రామానంద తీర్థ నేతృత్వంలో సత్యాగ్రహం చేశారు. వీరిలో సత్యాగ్రహం ఉద్యమ మొదటి డిక్టేటర్ (సర్వాధికారి) రామానంద తీర్థ కావడం గమనార్హం. ఈ క్రమంలో స్వామి రామానంద తీర్థను హైదరా బాదులో 1938 అక్టోబరు 27వ తేదీన ప్రభుత్వం బంధించి, 18 నెలలు కఠిన శిక్షకు గురి చేసింది. నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామీజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియ చేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు. 1942–1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. దేశీయ సంస్థానాల మహాసభ కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింప బడిన బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి తిరిగి రాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది. హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించి నందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల అయినారు. రామానంద తీర్థ నాందేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకుడు. హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులు, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను పని చేశారు. 1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నాడు. 1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహా సభకు స్వామీజీ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామీజీ ఎనిమిది తెలంగాణ జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు. అంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆయన అంధ్రప్రదేశ్ పౌరుడుగానే హైదరాబాదులో నివాసం ఏర్పరుచు కొన్నారు. 1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్‌లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామీజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు. రామానంద తీర్థ స్మారక తపాళా బిళ్ళను విడుదల చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా ...ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**పాతపట్నం జనవరి21, ప్రజా జ్యోతి న్యూస్** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఎంతోమంది తెలుగు వాళ్ళ వీరోచిత పోరాటాల త్యాగఫలాలతో సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్, అలాంటి స్టీల్ ప్లాంట్ ను పునర్జీవింప చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలియజేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పై ఉన్న కేసుల నుంచి విముక్తి పొందడం కోసం కావాలంటే రాష్ట్రాన్ని తాకపడతానని,సీఎంగా జగన్ మోహన్ రెడ్డి డిల్లీ వెళ్లే వాడు, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలి ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నించాడే తప్ప ఏనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసంగాని విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకూడదని ఈనాడు పోరాటాలు చేయలేదని, అలాగే,1994 లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చెయ్యాలని ప్రయత్నిస్తే ఎర్రం నాయుడు నేతృత్వంలో టిడిపి ఎంపీల పోరాటంతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తగ్గింది.నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు డిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతీ సారి రాష్ట్రానికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పుతూనే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో కూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుండి గట్టెక్కాలంటే 18 వేల కోట్లయినా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎంపీ భరత్ విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ పండ్ క్రింద జిఎస్టి చెల్లింపులకు 500 కోట్ల రూపాయలు, ముడి సరుకు సంబంధించి బ్యాంక్ అప్పులు చెల్లింపులకు 1150 కోట్లు చొప్పున మొత్తం 1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సహాయం అందించింది. నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా 11,440 కోట్ల రూపాయల సహాయాన్ని కేంద్రం ప్రకటించడం, అభినందనీయం. చంద్రబాబు పనితీరు చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి నేడు తన సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని, మీ తప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మీరు అసత్యాలను ప్రచారం చేసినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మరని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక సంక్షోభం ఏర్పడిన ప్రతిసారి చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కు ఆర్థిక భరోసా లభిస్తోందని మీడియా ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఐదు మండలాల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు..

# తిడ్డిమీ గ్రామంలో జరిగిన పశు ఆరోగ్య శిబిరంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మందులను పరిశీలిస్తున్న శాసనసభ్యులు ఎంజీఆర్.





**పాతపట్నం జనవరి21, ప్రజా జ్యోతి న్యూస్** ఏడాదికో దూడ పుట్టేలా ప్రతి పాడి రైతు పశు వైద్యుల సలహాలు తీసుకోవాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. మండలంలో తిడ్డిమి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడి రైతు సంవత్సరానికి ఒక దూడ పుట్టేలా చర్యలు తీసుకోవాలని ,దానికి తగ్గట్టు పశు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను పశు పోషకులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి జయ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పశుగ్రాస పెంపకం , మినీ గోకులం ,సెక్స్ సార్టెడ్ సెమెన్ మొదలగు పథకాల గురించి వివరంగా తెలుసుకోవాలన్నారు. జిల్లా పశుగణా భివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పాడిపశువుల పెంపకంలో మెలకువలు పాటించి పశువులు సకాలంలో గర్భం దాల్చేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు, డాక్టర్ మందా లోకనాథం పశువైద్యాధికారులు డాక్టర్ బి. శ్రీవాణి ,డాక్టర్ అనిల్, డాక్టర్ మౌనిక మరియు స్థానిక పెద్దలు శివాల చిన్నయ్య, రవి వర్మ, పైల బాబ్జి, సర్పంచ్ ప్రతినిధి తూలుగు ప్రవీణ్, ఎంపీటీసీ కొప్పల గీత మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లేడుపేట సమస్యని డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కి త్వరలోనే వివరిస్తా జనసేన నాయకురాలు కోరికాన భవాని .





**హిరమండలం జనవరి21, ప్రజా జ్యోతి న్యూస్** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం చెందిన జిల్లేడు పేట గ్రామస్తుల తలరాతన మార్చే నాయకుని కోసం ఎదురుచూస్తున్నారు, కనీసం రోడ్డు సదుపాయం కూడా లేని గ్రామము శ్రీకాకుళం జిల్లాలో ఉందంటే రాజకీయ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వైద్యానికి హాస్పిటల్ కి వెళ్లాం అన్నా విద్యార్థులు చదువులకు వెళ్లాలన్నా సరైన రహదారి లేక గ్రామస్తులు చదువులకు దూరంగా ఉంటున్నారు, అత్యవసర పరిస్థితిలో వైద్యం కోసం రహదారి లేక ఎన్నో ప్రాణాలు కళ్ళముందే గాల్లో కలిసిపోతున్న విషాద పరిస్థితులు, అంబులెన్స్ కూడా గ్రామంలోనికి రాడానికి రహదారిలేని దౌర్భాగ్య స్థితిలో జీవనం గడుపుతున్న జిల్లేడు పేట గ్రామస్తుల ఆవేదన అర్థం చేసుకోమని, ఎన్నికల ముందు ఎంతో మంది రాజకీయ నాయకులు వస్తారు ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెబుతారు ఎన్నికలు అయిపోగానే వారి పని అయిపోయింది అని చేతులు దులుపుకొని వెళ్లిపోతున్నారు.గతంలో వైఎస్ఆర్సీపీ వారు రోడ్డు కోసం శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారు .యెన్నో ఏళ్ళ తరబడి రోడ్డు సదుపాయం లేక నది మార్గంలో పడవలోనే వెళ్తున్నారు,ఏ శుభకార్యమైన వెళ్లాలి,ఎవరు చనిపోయిన పడవలోనే తీసుకువెళ్లాలి అని జనసేన నాయకురాలు కోరికాన భవానీకి గ్రామస్తులు తమ బాధను తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.త్వరలోనే డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కి కలిసి జిల్లేడుపేట గ్రామస్తుల సమస్యని వివరించి పూర్తిగా పరిష్కరించే వరకు నేను మీకు అండగా ఉంటానని కోరికాన భవాని జిల్లేడుపేట గ్రామస్థులకు తెలియజేశారు.

## పశు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు..



**కొత్తూరు జనవరి21, ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మన ముఖ్యమంత్రి పిలు పునిచ్చారనీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అన్నారు. కొత్తూరు మండల కేంద్రంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవి ష్కరిం చారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించ డానికి ప్రభు త్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పం పిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని తెలిపారు.పశువులు ఉన్న దేశం ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉంటుందని అందుకే అందరూ పశువులను ఎక్కువుగా పెంచాలని వాటి పట్ల భక్తి భావం, స్నేహ భావం కలిగి ఉండాలని రైతులతో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణరావు , మండల వెటర్నరీ స్టాఫ్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎల్.ఎన్.పేట త్రాగు నీటి సమస్యలు పరిష్కరించమని జనసేన నాయకురాలు కొరికాన భవాని కి వినతి పత్రం అందించిన గ్రామస్తులు..





**ఎల్.ఎన్.పేట జనవరి21, ప్రజా జ్యోతి న్యూస్** ఎల్.ఎన్.పేట మండలం లో గత కొన్నాళ్లుగా అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య వలన చాలామంది గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు, కొన్ని గ్రామాల్లో మినరల్ డ్రింకింగ్ వాటర్ ట్యాంకర్ ద్వారా పంపించి దాహం తీర్చిన భవాని కి బోర్రమాంబాపురం,బరాటం, గడేవానిపేట గ్రామస్తులు త్రాగు నీటి సమస్య చెప్పగా నేడు భవాని స్వయంగా విచ్చేసి వారీ సమస్యని అడిగి పూర్తిగా తెలుసుకున్నారు,త్వరలోనే ఈ సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## కసాపురం దేవస్థానంలో మన్యుసూక్త హెూమం



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం కసాపురం. లొ ఈరోజు మన్యుసూక్త హెూమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె. వాణి, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, ప్రశాంత్ స్వామి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పిస్తాం**

నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం -కసాపురం. లో నంద్యాల జిల్లా డోన్ మండలం బి. రామదుర్గం గ్రామానికి చెందిన అలంకొండ రామాంజనేయులు చీఫ్ డిజైన్ ఇంజనీర్ ( అస్సిస్ ఇన్ఫ్రా కాన్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్) హైదరాబాదు భవిష్యత్తులో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యము కల్పించుటకు కాను ఆలయ ప్రణాళిక రూపకల్పన చేయుటలో భాగంగా ఆలయ ఈఓ కె. వాణి , ఆలయ అధికారులతో చర్చించి పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.

## శ్రీకాకుళం బీజేపీ జిల్లా అధ్యక్షులుగా సిరిపురం తేజేశ్వర రావు..



**పాతపట్నం, జనవరి 21, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లాలో బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు జరిగిన నామినేషన్లలో ఆరుగురు అభ్యర్థులు పోటీ ఆరుగురు అభ్యర్థులులో పార్టీ అధిష్ఠానం సిరిపురం తేజేశ్వరరావుని ఖరారుసిరిపురం ఎన్నికతో పాతపట్నం బీజేపీ వర్గాల్లో నూతన ఉత్సాహం నెలకొంది..

## రాతిదూలం లాగుడు పోటీలకు రెండవ బహుమతి 15వేల రూపాయలు

# విరాళం అందజేసిన నాగులగుడ్డం వెంకటరమణ





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి మండలం కొండూరు రోడ్డు అంకాల్లమ్మ కుంటేమ్మ దేవస్థానము నందు రాతి దూలం లాగు పోటీలకు రెండో బహుమతి 15వేల రూపాయలు విరాళాలు అందజేసిన వైసిపి నాయకులు నాగులగుడం దాసరి వెంకటరమణ
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అంకాలమ్మ కుంటెమ్మ జాతర సందర్భంగా రాతి దూలం లాగు పోటీలకు తన వంతు సహాయంగా 15000 రూపాయలు విరాళాలు అందజేస్తున్నామని తెలిపారు
అలానే అమ్మవారి దయతో ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు అలానే రాబోయే సంవత్సరం కూడా రెండవ బహుమతి గానీ మొదటి బహుమతి గానీ రాతి దూలం లాగుడు పోటీలకు విరాళాలు అందజేస్తామని అన్నారు రెండో బహుమతి గుడి కమిటీ నంబర్లు ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు రాతి దూలం లాగు పశు యాజమాన్యులు నాగులగుడ్డం వెంకట రమణ కు ఘనంగా సన్మానం చేశారు
అలానే రెండవ బహుమతి అందజేసే అవకాశం ఇచ్చినందుకు గుడి పెద్దలకు గ్రామస్తులకు రాతి దూలం లాగు పశు యాజమాన్లకు ప్రజలకు వైసీపీ నాయకుడు నాగులగుడం వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

## పామిడి శ్రీశ్రీఅంకాలమ్మ, కుంటెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలో వెలిసినటువంటి శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి కుంటెమ్మ తల్లి 17వ జాతర మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని గుడి పూజారి పెద్ద నాగన్న తెలిపారు.రోజు అన్నదానం జరుగుతుందని 22వ తేదీన జాతర ముగుస్తుందనీ,భక్తులు,ప్రజలు, అమ్మవారి దర్శనం చేసుకోవాలని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## అంబటిని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, జనవరి 21,ప్రజా జ్యోతి న్యూస్ :** రాగోలు జెమ్స్ ఆసుపత్రి లో అంబటి లక్ష్మణరావు ను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం నాడు పరామర్శించారు.ఆమదాలవలస మండలం చిన్నజొన్నవలసకు చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు అంబటి లక్షమనారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు.జేమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఆయనను మంగళవారం సాయంత్రం తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు తమ్మినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలకు ఒకే రోజు

## రూ. 5 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం.

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దాక్టరు నిమ్మల రామానాయుడు.



**పోడూరు, జనవరి21,ప్రజాజ్యోతి న్యూస్** .రాష్ట్రంలో ప్రజా కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి జోడు గుర్రల్లా తీసుకు వెళ్ళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి, కొమ్ము చిక్కాల గ్రామాల్లో మంగళవారం రూ. 5 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు,శిలాఫలకాలాలను మంత్రి ఆవిష్కరించారు. అడుగడుగునా ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు,పారిశ్రామికవేత్తలు కలసి పెట్టుబడులుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారని అన్నారు.యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయని, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చూసినా రూ 750 నుండి 2 వేలు రూపాయలు మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రూ 4 వేలు,రూ 6 వేలు,రూ 10 వేలు, రూ 15 వేలు రూపాయలు ప్రతి నెల 1 వ తేదీ ఉదయాన్నే ప్రతి ఇంటికి వెళ్లి ఇస్తున్నామని అన్నారు.సాక్షాత్తు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు సేవలు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని అన్నారు.అన్నా క్యాంటీన్లు ద్వారా పేదవానికి రూ 15 రూపాయలకే మూడు పూటలు భోజనాలు పెడుతున్నామని, వచ్చే నెలలో రాష్ట్రంలో 80 అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు యస్.యం.ఫాజిల్, యంపిడివో బి.మంగాకుమారి, డిఇలు కలవకోలను దుర్గారామస్వామి, పి.శ్రీనివాస రావు, రామాయణం త్రిమూర్తులు, ఈవోపిఆర్టికె.యం.వైభవతి, యంపిపి సబ్బితి సుమంగళి, జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, గ్రామ సర్పంచి చెల్లబోయిన పద్మ పార్వతి శారద,నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసీరావు, కోడి విజయ భాస్కర్, గ్రామ సచివాలయం సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ ఏర్పాటు పనులలో నాణ్యత పాటించాలి.

పాలకొల్లు డయాలసిస్ సెంటరు పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు. జనవరి 21. ప్రజాజ్యోతి. ( కొట్టి రామం ) :** పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న డయాలసిస్సెంటర్ పనులలో రోగులకు మంచి వైద్యం అందేలా నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనులను మంగళవారం మంత్రి నిమ్మల పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ కు అవసరమైన మంచినీటికి తలెత్తిన ఇబ్బందులను సంబంధిత ఇంజనీరింగు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళగా పరిష్కార చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పనుల్లో పరిశుభ్రత కనిపించాలని సూచించారు. గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన రూ 12. 60 కోట్లతో చేపట్టిన ఆసుపత్రి కొత్త భవనం నిర్మాణ పనులను పరిశీలించి ఇంజనీరింగు అధికారులకు, ఏజెన్సీకి మంత్రి రామానాయుడు పలు సూచనలను చేశారు. వైద్యాధికారులతో పాటు ఇంజనీరింగు అధికారులు, మున్సిపల్ ప్రత్యేక అధికారి దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ బి. విజయ సారథి, టిడిపి, బిజెపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు కీర్తి పురస్కారంతో డా. బాలచందర్కి కి సత్కారం



**పెనుగొండ జనవరి 21 ప్రజాజ్యోతి న్యూస్ :** వరల్డ్ రైటర్స్ ఫోరమ్ వరల్డ్ పొయెట్రీ అకాడమీ తెలుగు అసోసియేషన్ అఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఐ యస్ ఓ గుర్తింపు పొంది తెలుగు సాహిత్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ దేశ విదేశాలలో జాతీయ అంత ర్జాతీయ కవి సమ్మేళనాలు నిర్వహి స్తూ వేలమంది కవులను ప్రోత్సహిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక ఆద్వర్యంలో విజయవాడ శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేదికపై, పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత గాయకుడు ఆస్కా చైర్మన్ డా. బాలచందర్ ను తెలుగు కీర్తి పురస్కారంతో సంస్థ సి ఈ ఓ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ముఖ్య అతిథి బోయి హైమావతి కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరీభూషణం జాతీయ ప్రధాన కార్యదర్శి పార్ధసారధి మరియు కార్యవర్గం డాక్టర్ బాలచందర్ ను శాలువా మెమొంటో దృవపత్రం పూలమాల కిరీటంతో ఘనంగా సత్కరించినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు తెలుగు భాషా తెలుగు సాహిత్యం తెలుగు వైభవం తెలుగు సంస్కృతి - సాంప్రదాయాలు తెలుగు కళల పరిరక్షణకు మరియు అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారంతో సత్కరించారని డాక్టర్ బాలచందర్ తెలిపారు ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కె రామచంద్రరాజు ఉభయ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ మండలంలోని నక్కనదొడ్డి కొట్టాల గ్రామం టిడిపి నాయకుడు సయ్యద్ వలి సమక్షంలో గుంటకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎన్ కొట్టాల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గుమ్మనూరు నారాయణస్వామి . గత 10 సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేని ఎన్. కొట్టాల గ్రామం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో కచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , లాయర్ కృష్ణ రెడ్డి , తలారి మస్తానప్ప మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కోట రమణను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస ,జనవరి 21,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం తమ్మయ్య పేట గ్రామానికి చెందిన కోట రమణను మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం మంగళవారం నాడు పరామర్శించారు. ఇటీవల కోట రమణ గుండె సంబంధిత వ్యాధికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఆ సమయంలో తమ్మినేని తనయుడికి హైదరాబాద్ లో శస్త్ర చికిత్స జరగడం వల్ల ఆయన పరామర్శించలేక పోయారు. మంగళవారం రమణ నివాసం లో తమ్మినేని ఆయనను కలుసుకుని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు , సింగు పురపు మోహన్ రావు , తమ్మినేని వేణు ,స్థానిక వైసిపి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

# 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రత్తిపాడు ప్రజాజ్యోతి స్టాప్ రిపోర్టర్ శ్రీను






గొల్లప్రోలు : చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసితిరిగిన ఆ స్నేహితులు మంగళవారం చదువుకునే రోజులలో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ కేరింతలతో ఉత్సహంగా గడిపారు స్నేహితులంతా ఒకటై స్నేహబంధాన్ని మరింతగా బలపర్చుకొన్నారు గొల్లప్రోలు మండలం చేబ్రోలు కోకో ఫామ్ హౌస్ ఆవరణలో శాంతి ఆశ్రమం శాంతి ఎయిడెడ్ హై స్కూల్ 1999%-%2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి 25 ఏళ్ళ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం శాంతి ఆశ్రమం ఓంకార్ స్వామీజీ జయంతి సందర్భంగా స్వామీజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని కోకో పామ్ హౌస్ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సహంగా గడిపారు వివిధ వృత్తుల్లో ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఒకచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలలో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు ఈ సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ చైర్ గేములు నిర్వహించారు గెలిచిన వారికి బహుమతులను అందజేశారు ముందుగా పరిచయం కార్యక్రమం నిర్వహించారు అలాగే గ్రూప్ ఫోటోలతో తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు అనంతరం ఆత్మీయ కలయిక కు కృషి చేసిన స్నేహితులకు తోటి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు మరల ఈ ఆత్మీయ కలయికకు కృషిచేసేలా అందరూ మాట్లాడుకుంటూ బరువెక్కిన హృదయాలతో వీడ్కోలు కార్యక్రమంతో కార్యక్రమం ముగించారు

# విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి : జిల్లా ఎస్పీ**



**వనపర్తి :** వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆఖటూ భాష నాయక్ , అరుణ గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ంఒఆఓ సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి మరియు ఉద్గం పోర్టల్ గురించి కూడా తెలియజేశారు.. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ గారు మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా ఖటూఃజ, ఖఓఏఏఃజ మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఆత్మీయ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు

**కలెక్టర్ మను చౌదరి**



**సిద్దిపేట :** అర్హత ఉన్నవారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో మరియు చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం నుండి 24 వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితా ను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీ ఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ..వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిన్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్ లకు మరియు వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ..వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ..పట్టణ సభలు మరియు మండల కేంద్రాల్లో.. మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం చరిత్రలో చారిత్రాత్మక రోజు

**ఒకే రోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు**

**ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత తమదే..**

**అభివృద్ధిలో భాగస్వాములు కావాలి తప్ప అభివృద్ధి నిరోధకులు కారాదు..**

**కాలుష్య జలాల నుండి ఇక శాశ్వత విముక్తి..**

**అభివృద్ధిలో ఆదర్శంగా బొల్లారం మున్సిపాలిటీ..**

**ప్రతి గల్లీకి సిసి రోడ్డు.. యుజిడీలు..**

**ఆహ్లాదం కోసం పార్కులు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**బొల్లారం :** బొల్లారం మున్సిపల్ చరిత్రలోనే ఒకేరోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకు తెలుసునని.. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామని వ్యాఖ్యానించారు. మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 46 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేశారు. పలు కాలనీలలో పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. అనంతరం 26 కోట్ల 50 లక్షల రూపాయలతో జలమండలి ద్వారా నిర్మించిన రిజర్వాయర్ల నుండి ఇంటింటికి మంచినీటి సరఫరా వ్యవస్థను ప్రారంభించడంతోపాటు పంప్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం పాలకమండలితో కలిసి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు. 26 కోట్ల 50 లక్షల రూపాయలతో భారీ రిజర్వాయర్లు, పంప్ హౌస్ నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం నిరుపేద మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని.. వారి ఆర్థిక అభివృద్ధికి సైతం సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు నిర్మించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలు క్షమించరని తెలిపారు. భవిష్యత్తులోనూ బొల్లారం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎం సుబ్బారాయుడు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల మంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలోనే సాగు నీటికి కట కట

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందిపంట పొలాలకు నీళ్ల కోసం రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిని దుస్థితిని కల్పించిందిసాగు నీటి శాఖ మంత్రి సొంత జిల్లా సూర్యపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి.యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారు. భాగంగా తుంగతుర్తి, సూర్యపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారు. ప్రచారం చేసుకున్నారు గానీ, రైతన్నల పంట పొలాలకు నీళు మాత్రం విడుదల చేయడం లేదు.మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలి నాట్ల దశలోనే సాగునీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహ మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైంది. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించండి.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారికి ఆర్థిక సాయం అందించిన అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణం నరాల శెట్టి వారి పాలెం లో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న వస్తువులు కట్టు బట్టలతో సహా సర్వం కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న టాక్సీ డ్రైవర్ షేక్ వలి కుటుంబానికి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారు బాపట్ల జిల్లా క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ చేతుల మీదగా షేక్ వలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అనంతరం క్రైమ్ డి ఎస్ పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను అని తెలిపారు ఆపదలో ఉన్నవారికి మేమున్నాము అని ఒక భరోసా ఇవ్వటం చాలా మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చందనం మధుబాబు చందనం రాజేష్ కొండపాటూరి అనిల్ కుమార్ షేక్ షౌకత్ అలీ వైయస్ రావు తదితరులు పాల్గొన్నారు

## దాగిన దోమల నివారణకు డే ఫాగింగ్



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమంటూ పురపాలక సంఘ పరిధిలో ఉన్న డ్రైనేజీ కల్వర్టులలో నివాసం ఏర్పరచుకొని రాత్రి అయితే మేమే పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్నాము అంటూ ప్రజల మీద విరుచుకుపడుతున్న దోమలను మంగళవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు కల్వర్టులలో దాగిన దోమలను తరిమికొట్టారు పట్టణంలో అన్ని ప్రధాన డ్రైనేజీలలో అంతర్గత రహదారుల డ్రైనేజీల నందు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షకీల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు సి హెచ్ కరుణ పట్టణంలో ప్రధాన రహదారులందు ఉన్న కల్వర్టులను అంతర్గతంగా ఉన్న డ్రైనేజీలను ఎన్నుకొని దగ్గరుండి సిబ్బందితో కలిసి దోమల నివారణ ఫాగింగ్ ను పర్యవేక్షించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి పాల్గొని ఫాగింగ్ ను మరియు పట్టణంలో ఉన్న మంచినీటి లీకేజీలను పరిశీలించి తమ వెంట ఉన్న సంబంధిత అధికారులకు లీకేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

**వనపర్తి :** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తెలిపారు. జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మొదటి రోజు కొత్తకోట మండలంలోని కానాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు.

## వీసా మోసం చేసిన కేసులో గల్ఫ్ ఏజెంట్‌కు

### 3 ఏళ్ల జైలు తోపాటు 1 వెయ్యి జరిమాన

**జగిత్యాల :** గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన విధిస్తూ జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించింది.మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా, పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయ నమ్మించి రాపిల్లి నాగేష్ తోపాటు అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000 రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు ఇచ్చాడు..

## ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో జరుగు
# ఏఐటీయూసీజిల్లా స్థాయి కార్యశాలను జయప్రదం చేయండి.

జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

**అనంతపురం జనవరి 21:** అనంతపురం జిల్లాలోకార్మిక సమస్యలపై ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో జరుగు AITUC జిల్లా స్థాయి కార్యశాలలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ పోరాటాలను నిర్మిస్తామని AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి తెలిపారు, ఈ రోజు AITUC జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కార్యాలయంలో కార్యశాల కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కార్మిక,ఉద్యోగ సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు ,ఎన్ని పోరాటాలు నిర్వహించినా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు, ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత కల్పించడం మానేసి అవుట్సోర్సింగ్ వ్యవస్థని ప్రోత్సహిస్తున్నారన్నారు, కనీస వేతనాలు ఇవ్వడం లేదు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 20 సం,ల నుండి ఉద్యమాలు నిర్వహిస్తున్నా పాలకులు మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు,సమస్యలపై కార్మికులను చైతన్యం పరిచి చట్టాలు,జిఓ లపై అవగాహన కల్పించడానికి ఈ కార్యశాల ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా




అధ్యక్షులు రాజు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి SCM భాష,హమాలి యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా రెవెన్యూ అధికారి
# మలోల పై చర్యలు తీసుకోవాలి

డాక్టర్ హెచ్ రామచంద్ర
రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జీవి ఉజ్వల్

**అనంతపూర్ జనవరి 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తెచ్చిన రాజ్యాంగం కల్పించిన హక్కులతో తప్పనిసర పరిస్థితుల్లో తలలు ఊపుతున్నారే తప్ప మనుధర్మవాదం ఇంకా దళితులను, దళితుల మనోభావాలను దెబ్బతీస్తూనే ఉంది.అలాంటి ఒక దుస్సంఘటన అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిన్న సోమవారం జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏకసభ్య కమిషన్ జిల్లా కలెక్టర్ గారు జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష వినిధుల స్వీకరణ జరుగుతుంటే ఒక బాధ్యతాయుతమైన జిల్లా రెవెన్యూ అధికారి ఇదేమి పట్టనట్లు ఆన్లైన్లో జూదం రమ్మీ ఆడుకోవడం ఎంత విడ్డూరం?

ఈ ఘటన ప్రజాస్వామ్యవాదులందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. దళితులు, దళిత మేధావులు, దళిత ప్రజా సంఘాల వారు అంత ముఖ్యమైన దళిత సమస్య మీద జరుగుతున్న కార్యక్రమం అంటే డిఆర్ఓకు అంత నిర్లక్ష్య భావమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లి ఇన్నేళ్లయినా దళితుల పట్ల సానుకూల మానవీయ కోణం లేని మనువాద భావజాల భావ దారిద్ర్యం ఇంకా కొనసాగుతుంది అనడానికి ఈ ఘటన నిదర్శనం. దళితుల మనోభావాలను దెబ్బతీసిన అభినవ మనువు మలోల పై ఇప్పటికీ చర్యలు తీసుకోకుండా ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించే పనిలో ఉన్నారంటే, రక్షించే వారు ప్రభుత్వ యంత్రాంగంలో ఎంత బలంగా ఉన్నారో అర్థమవుతుంది. ఇది ఇది భారత రాజ్యాంగానికి భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మానవీయ సమాజానికి గొడ్డలి పెట్టు కనుక వెంటనే దురాహంకార రెవెన్యూ అధికారి పై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చైతన్యం తీసుకురావాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది.



## తిరుపతి నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు

2024 ఎన్నికలలో సమర్థవంతంగా పనిచేసిన హర్షవర్ధన్ రాజు



తిరుపతి నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నియమితులయ్యారు. ఆయనకు గతంలోనూ తిరుపతి ఎస్పీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇటీవల తిరుపతిలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యులను చేస్తూ ఎస్పీ సుబ్బరాయుడును బదిలీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన్ను తిరిగి తిరుపతిలోనే ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్

కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ బదిలీ అయ్యారు. నూతన ఎస్పీగా 2012 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన విక్రాంత్ పాటిల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన కాకినాడ జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. త్వరలో కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా విక్రాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. బిందుమాధవ్ కాకినాడ ఎస్పీగా నియమితులయ్యారు.



కర్నూలు జిల్లా. జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు

## కలెక్టర్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేక్ అకౌంట్

– స్పందించి నష్టపోకండిః అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, జనవరి 21):** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేరుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు చెందిన సైబర్ మోసగాళ్లు ఒక ఫేక్ ఖాతాను సృష్టించారు.




o9779748339144 నంబర్తో సృష్టించిన ఖాతా పూర్తిగా మోసపూరితమైనదని, ఆ నంబర్ ద్వారా డబ్బులు అడగటం లాంటి మోసపూరక చర్యలు జరుగుతున్నాయని, ఎవరికి ఎటువంటి నగదు బదిలీ చేయరాదని కలెక్టర్ దినేష్ కుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆ నంబర్ నుండి వచ్చిన కాల్స్ కు, మెసేజ్ లకు ఎవరూ స్పందించరాదని, స్పందించి నష్టపోవద్దని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఆ నెంబర్కు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు..

## మరూరు ఊరిదేవరలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు
వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం జనవరి 21:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోనిరాప్తాడు మండలం మరూరు గ్రామంలో ఊరిదేవర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే పరిటాల సునీతకు, శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని దేవతల ఆశీస్సులతో గ్రామస్తులంతా ఐక్యంగా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్తులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తర్వాత గ్రామస్తులతో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరించారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాకతో గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది....

## పశుసంవర్థకశాఖ వారి ఆధ్వరంలో "ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొన్న కూటమి నేతలు

**తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ జనవరి 20:** అనపర్తి మండలము, పేరారామ చంద్రపురం గ్రామం లో "రైతుసేవా కేంద్రం" నందు ఆంధ్రప్రదేశ్ పశు సంవర్థకశాఖ వారి ఆధ్వరంలో "ఉచిత పశు వైద్య శిబిరం" కార్యక్రమంలో రైతులకు సీజన్ వ్యాధులపై అవగాహన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పశువైద్య చికిత్సలు, గర్భకోశవ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధకటేకాలు, నట్టల ఉనివారణ కార్యక్రమము . పరువ్యాధి నిర్ధారణ పశిక్షలు, శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సులు నిర్వహించడం మైనదని డాక్టర్ వై శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 52 పాడి పశువుల కు సూడిపరీక్షలు, గర్భకోశ చికిత్సలు, నట్టల నివారణ కార్యక్రమం చేపట్టారు. చిన్న జీవాలు 50 మేకలు, 160 కొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేతల సుధాకర్ రెడ్డి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ద్వారంపూడి తాతా రెడ్డి, అనపర్తి మండలం బిజెపి ప్రెసిడెంట్ కర్రి బుల్లిరెడ్డి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.




## టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై ప్రణాళికలు అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్





**పుట్టపర్తి. జనవరి 21:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు టెంపుల్ టూరిజం సర్క్యూట్పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట పర్యాటక ప్రాజెక్టుల కోసం భూమిని గుర్తించి, భూమి అభ్యర్థన కోసం ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా టూరిజం అధికారిని ఆదేశించారు. లేపాక్షి అదనపు గదులు, మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తిచేయాలని టూరిజం అధికారులను ఆదేశించారు. లేపాక్షి లోనే ఓపెన్ ఆడిటోరి నిర్మాణం పనులకు ప్రణాళిక చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ బోటు అనుమతుకు కార్యచరణ ప్రణాళిక చేపట్టాలని టూరిజం అధికారులను ఆదేశించారు తనకల్లు మండలం కోటపల్లి గ్రామం రేస్ ట్రాక్ & థీమ్డ్ లగ్జరీ రిసార్ట్ పిపిపి ప్రాజెక్ట్ స్థితి పెండింగ్లో ఉంది. త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. వివరాలతో పాటు ప్రాజెక్ట్ స్థితి నివేదికతో కార్యాలయానికి హాజరు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లేపాక్షి ఆలయం జటాయు థీమ్ పార్క్ ఫుడ్ కోర్ట్ మరియు స్టాల్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి నరసయ్య,, జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి, పురావస్తు శాఖ ఏడి రజిత, ఎండోమెంట్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆరె పద్మ నాబన్, జ్యోతి కేశవ, హరికృష్ణ, అయ్యప్ప, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ముగిసిన
# కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

వివిధ కారణాలతో గైర్హాజరైన మరియు అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజున అవకాశమిచ్చిన జిల్లా ఎస్పీ

గత నెల 30 వ తేదీ ప్రారంభం నుండీ ముగింపు వరకు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా యావత్తు ఈ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జగదీష్

జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం జనవరి 21:** జిల్లాలో గత నెల 30 వ తేదీ నుండీ కొనసాగుతోన్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (%ూమీ, ూజు%) పరీక్షలు మంగళవారం ముగిశాయి. వివిధ కారణాలతో గైర్హాజరైన అభ్యర్థులకు మరియు ఎత్తు, ఛాతీ కొలతలు, తదితర అంశాలలో అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజున జిల్లా ఎస్పీ పి.జగదీష్ అవకాశమిచ్చారు. మళ్లీ సదరు అంశాలపై పరీక్షలు నిర్వహించారు. గత నెల 30 వ తేదీ ప్రారంభం నుండీ ముగింపు వరకు ఈవెంట్స్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా యావత్తు ఈ ప్రక్రియను దగ్గరుండి జిల్లా ఎస్పీ పర్యవేక్షించి విజయవంతం చేశారు.

ఆఖరు రోజున పారదర్శకంగా జరిగిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( PMT, PET) జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు ( PMT, PET) మంగళవారం పారదర్శకంగా జరిగాయి.లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ (APSLRB) నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుఢ్య పరీక్షల నిర్వహించారు. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో వేకువజామునే హాజరయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి కొలతలు ఆతర్వాత 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియచేసిన ధర్మవరం బిజెపి నాయకులు

**ధర్మవరం జనవరి 21:** మంగళవారం పుట్టపర్తి లో జరిగిన సమావేశం లో గోరంట్ల కు చెందిన జి.యం.శేఖర్ ని రెండవ సారి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల అధ్యక్షులు,బిజెపి నాయకులు హాజరుయ్యారు.ఈ సందర్బంగా ధర్మవరం బిజెపి నాయకులు అంబటి సతీష్, జింకా చంద్రశేఖర్, సాకే ఓబిలేసు నూతన జిల్లా అధ్యక్షులు కి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం బిజెపి నాయకులు నాగభూషణం,గొడుగు నాగరాజు గరుగు మల్లికార్జున, కొండమీద రాయుడు,చింతా మంజునాథ్,ప్రదీప్, మహేష్,నాగరత్నమ్మ, రాధమ్మ, శారదమ్మ, మహాలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేం

సీనియర్ జర్నలిస్టు నందినేని దేవప్రసాద్ సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

తెలుగుదేశం పార్టీలో కూడా ఆయన సేవలందించడం గర్వకారణంగా ఉంది

దేవప్రసాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం జనవరి 21:** మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు నందిని దేవప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. ఆయన సభను నరంలోని ప్రెస్ క్లబ్ లో పెద్ద ఎత్తున నిర్వహించారు. పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దేవ ప్రసాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టు నందినేని దేవ ప్రసాద్ ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జీవితం మొత్తం నిస్వార్థంగా మీడియా రంగానికే పరిమితమయ్యారని అన్నారు. 1995 లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన.. 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు అదే సంస్థలో పనిచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఆయన మీడియా రంగంలోనే కాకుండా 1983లో తెలుగు విద్యార్థి విభాగం, తెలుగు యువతలో కూడా పనిచేశారన్నారు. ఆయన జీవితంలో ఎన్నో విలువైన ఆస్తులు కూడా కోల్పోయారని... విలువలతో కూడిన జీవనం ఆయన చేశారన్నారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ జర్నలిస్టులే కుటుంబంగా భావించి... ప్రెస్ క్లబ్ ఇల్లుగా భావించారన్నారు. జర్నలిస్టుగా ఆయన మచ్చలేని వ్యక్తిగా నిలిచారన్నారు. నందినేని దేవప్రసాద్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్ అధ్యక్షత వహించారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి సీనియర్ జర్నలిస్టులు తలారి రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు రామాంజనేయులు రామకృష్ణ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నాయుడు సుధాకర్ కేశవ్ రవి శివారెడ్డి జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి విజయరాజు సీనియర్ జర్నలిస్టులు మార్కండేయులు దాస్ చంద్రశేఖర్ పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు

## సంకల్ప, పీఎం విశ్వకర్మ,
# నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి






జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం, జనవరి 21 :** సంకల్ప, పీఎం విశ్వకర్మ, డీఎస్సీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులకు ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా నైపుణ్య కమిటీ (డిస్టిక్ స్కిల్ కమిటీ) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ మిషన్ సామర్థ్యం పెంపుందేలా చూడాలని జిల్లా లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పీఎం విశ్వకర్మ, %ణూజ% తదితర కార్యక్రమాలనుపై చర్చించి జిల్లా నైపుణ్య అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్ప ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఎక్కువమందిని శిక్షణ ఇచ్చేటట్లు, సెంటర్లు పెంచే విధంగా చూడాలని తెలిపారు. దీనికి సంబంధించి నివేదికలు తయారు చేయాలని,శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళా నిర్వహించాలని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు రీజనల్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. ప్రతినెలా జాబ్ మేళా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జాబ్ మేళా నిర్వహించుటకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీలోని సభ్యులందరికీ అనంతపురం జిల్లా నుండి మంచి నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలని దీనికి అందరూ కృషి చేయాలని తెలిపారు. %ణూజ% కమిటీ సభ్యులందరికీ మెరుగైన కమ్యూనికేషన్ కోసం %ణూజ ఔష్ఘ్రూరాూజూజూ% సమూహం ఏర్పాటు చేయాలని సూచించారు. స్కిల్స్ సెన్సెస్ పూర్తిచేసే విధంగా చూడాలని, ఆటోమోటివ్ మరియు మైనింగ్ రంగాల కోసం సమగ్ర శిక్షణా కోర్సులను అభివృద్ధి చేసి, వాటిని అమలు చేయాలని తెలిపారు. కియా సంస్థ ద్వారా 1900 మందికి శిక్షణ ఇస్తున్నామని ప్రతి నెల దాదాపుగా 240 మంది వరకు శిక్షణ పూర్తి చేసుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతున్నది తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ , డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఇడి బి సి వెల్ఫేర్ అధికారి , ఆర్ డి టి, కియో, ఇతర సంస్థల ప్రతినిధులు,పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధర్మవరం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం






ధర్మవరం నుంచి వలసలు కాదు.. ధర్మవరంకే వలసలు రావాలిలి

పరిటాల శ్రీరామ్

అందుకే వైసిపి నుంచి టిడిపిలోకి వస్తున్నారు

పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో లోనికోట నుంచి పెద్ద ఎత్తున టిడిపిలో చేరికలు

ధర్మవరంలో మహిళలు, యువతకు ఉపాధి కల్పిస్తాం... పరిటాల శ్రీరామ్

**ధర్మవరం జనవరి 21:** ధర్మవరం నియోజకవర్గం నుంచి బయట ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూశామని... అయితే ఇక నుంచి ధర్మవరం ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చేలా చేద్దామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని లోనికోట ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు అమర్ తో పాటు 50 కుటుంబాల వారు పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. లోనికోటలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ కు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. శ్రీరామ్ అమర్ తో పాటు 50 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేను ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు లోనికోట వాసులు మేమున్నామంటూ ధైర్యం ఇచ్చి.. ముందుకు నడిపించారని దానిని ఎప్పటికీ మరువబోనన్నారు. ఒకప్పుడు పరిటాల రవికి ఆ తర్వాత పరిటాల సునీతమ్మకు లోనికోట వాసులు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ధర్మవరం ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది గతంలోనే చాలామంది నా దృష్టికి తీసుకువచ్చారని వీటిని పరిష్కరించే దిశగా ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని శ్రీరామ్ అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని.. వీటిని సరిదిద్దుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇంకా కొన్ని అందడం లేదని చాలామంది చెబుతున్నారని.. అయితే రాష్ట్రాన్ని దారుణమైన పరిస్థితుల నుంచి గట్టెక్కించే విధంగా చంద్రబాబు ముందుకు వెళు న్నారని అన్నారు. ముందు రాష్ట్రం కుదుటపడ్డాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ప్రాంతంలో చాలామంది మహిళలకు ఉపాధి లేదని.. ఇక్కడ వారి కోసం ప్రత్యేకంగా స్టిచ్చింగ్ యూనిట్స్ ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మరోవైపు చాలామంది యువత చేనేత రంగంలో సరైన గిట్టుబాటు ధరలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని.. వీటి నివారణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మవరంలో కొత్తగా ఏమీ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని ఇక్కడ చేనేత పరిశ్రమను కాపాడితే... ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడికే వచ్చే బ్రతికే పరిస్థితి ఉంటుందన్నారు. మహిళలు, యువతకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మరోవైపు ధర్మవరం పట్టణవాసులు పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ముందుగా మన ఇంటి నుంచే పరిశుభ్రత ప్రారంభం కావాలన్నారు. చెత్తను ఎక్కడ బడితే అక్కడ వేయవద్దని పరిటాల శ్రీరామ్ సూచించారు. అయితే చాలా చోట్ల చెత్త వాహనాలు రావడం లేదని శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా.. తానే సొంతంగా 100 డస్ట్ బిన్లు ఏర్పాటు చేస్తానని సూచించారు. క్లీన్ అండ్ గ్రీన్ ధర్మవరం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## సీఎంఏలో ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ

104 మందికి 97 మంది ఉత్తీర్ణత

మంత్రి సవిత హర్షం



**అమరావతి : జనవరి 21:** సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్ మెంట్ అకౌంటెన్సీ) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపీ గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పరీక్షకు 104 మంది విద్యార్థులు హాజరవ్వగా, 97 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో 18 ఎంజేపీ గురుకుల కళాశాలలకు చెందిన 104 మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షకు సిద్ధమయ్యారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యా సంస్థ ఉచితంగా ఆన్ లైన్ ద్వారా శిక్షణ అందజేసింది. విద్యార్థులకు పలు అంశాల్లో ఎంజేపీ కళాశాలల సిబ్బంది సలహాలు సూచనలు కూడా అందజేశారు. ఇటీవల విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో 104 విద్యార్థులకు గాను 97 మంది ఉత్తీర్ణత సాధించారు. వారంతా సీఎంఏ ఇంటర్మీడియట్ అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో గట్టెక్కితే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30 నుంచి రూ.40 వేల ప్యాకేజీ లభించే అవకాశముంది.

**మంత్రి సవిత హర్షం**

సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో 97 మంది ఎంజేపీ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్ కు, కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలియజేశారు. బీసీ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో అత్యుత్తమ విద్య అందిస్తున్నారనడానికి ఎంజేపీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభే ఇందుకు నిదర్శనమని మంత్రి సవిత పేర్కొన్నారు.

## మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



**అనంతపురం జనవరి 21:** తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రివర్యులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో... ఈసారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాదిమందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.....

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియచేసిన ధర్మవరం బిజెపి నాయకులు

**ధర్మవరం జనవరి 21:** మంగళవారం పుట్టపర్తి లో జరిగిన సమావేశం లో గోరంట్ల కు



చెందిన జి.యం.శేఖర్ ని రెండవ సారి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల అధ్యక్షులు,బిజెపి నాయకులు హాజరుయ్యారు.ఈ సందర్భంగా ధర్మవరం బిజెపి నాయకులు అంబటి సతీష్, జింకా చంద్రశేఖర్, సాకే ఓబిలేసు నూతన జిల్లా అధ్యక్షులు కి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం బిజెపి నాయకులు నాగభూషణం,గొడుగు నాగరాజు గరుగు మల్లికార్జున, కొండమీద రాయుడు,చింతా మంజునాథ్,ప్రదీప్, మహేష్,నాగరత్నమ్మ, రాధమ్మ, శారదమ్మ, మహాలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.


## అనంత వాసులకు "తెలుగు కీర్తి" అవార్డులు

**అనంతపురం, జనవరి 21:** శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల



మీదుగా పలువురు అనంతవాసులు "తెలుగుకీర్తి" పురస్కారాన్ని మంగళవారం విజయవాడలో అందుకున్నారు. ప్రముఖ విద్యావేత్త, రచయిత, అనువాదకులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, అనంతపురం అర్బన్ సహకార బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, యూనివర్సిటీల విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బత్తల అశోక్ కుమార్ తదితరులున్నారు. డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విజయవాడలోని శ్రీ కౌతా పూర్ణానంద విలాస్ కళావేదికలో మంగళవారం జరిగిన ప్రత్యేకసభలో పలువురు కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలకు "తెలుగుకీర్తి" పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోయి భీమన్న సాహితీ నిధి ట్రస్ట్ చైర్ పర్సన్ బోయి హైమావతి, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం, ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణ, జాతీయ మీడియా ప్రతినిధి అమ్మూ బమ్మిడి తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

# నల్లద్రాక్ష తింటే ఈ సమస్యలన్నీ పరార్..




నల్ల ద్రాక్షలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. వీటిలో విటమిన్ బితో పాటు ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు లభిస్తాయి.. రెస్వెరాట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసైనిన్స్ వంటి పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి నుండి శరీరాన్ని కాపాడుతుంది. నల్లద్రాక్షలో ల్యూటిన్, జియాక్సంతిన్ వంటి సమ్మేళనాలు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. క్షీణత, కంటి శుక్లం వంటి ప్రమాదాలు దూరమవుతాయి. నల్లద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్స్ మంట, చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.నల్లద్రాక్షలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మనలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు మంచిది. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడి, బోలు ఎముకల సమస్య రాకుండా చేస్తుంది. అంతేకాదు..ఇందులో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. దీంతో కొంతవరకూ క్యాన్సర్ తగ్గుతుంది. నల్లద్రాక్షలో ల్యూటిన్, జియాక్సంతిన్ వంటి సమ్మేళనాలు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. క్షీణత, కంటి శుక్లం వంటి ప్రమాదాలు దూరమవుతాయి. నల్లద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్స్ మంట, చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నల్లద్రాక్షలో పొటాషియం రక్తపోటుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రక్తపోటుని తగ్గించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం కూడా తగ్గుతుంది. కాబట్టి, వీటిని తీసుకోవడం మంచిది. వీటిలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను ఆరోగ్యంగా మార్చుతుంది. ఎండిన నల్ల ద్రాక్ష తింటే మలబద్ధకం దూరం అవుతుంది. బరువు తగ్గాలనుకునేవారు నల్ల ద్రాక్ష తినటం మంచిది. ఇందులో అతితక్కువ క్యాలరీలు ,ఫైబర్ అధిక మొత్తంలో నీరు ఉంటుంది. నల్ల ద్రాక్షలో సహజ చక్కెరలు ఉండటం వల్ల మధుమేహం బాధితులకు మంచి పండుగా నిపుణులు చెబుతున్నారు.

## మొటిమలతో ఇబ్బందిపడుతున్నారా!



ప్రస్తుత రోజుల్లో చాలా మంది యువత ముఖంపై మొటిమల సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ మొటిమల కారణంగా ముఖం అందవిహీనంగా కనిపిస్తూ ఉంటుంది. ముఖంపై మొటిమలు ఎక్కువగా ఉండటం వల్ల నలుగురిలోకి వెళ్లాలి అన్న కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇక అమ్మాయిలు అయితే ముఖంపై మొటిమలను కవర్ చేసుకోవడానికి ఎక్కువ మొత్తంలో మేకప్ ని వేసుకుంటూ ఉంటారు. ఈ కానీ అబ్బాయిలు మాత్రం అంతగా పట్టించుకోరు. కానీ ఈ పింపుల్స్ కొన్ని కొన్ని సార్లు ఎక్కువ అయ్యి లావుగా మరి ముఖంపై గుంతలు కూడా ఏర్పడుతూ ఉంటాయి.అయితే మరి పింపుల్స్ సమస్య నుంచి బయట పడాలంటే ఏం చేయాలో ఎలాంటి చిట్కాలు పాటించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చలికాలంలో వచ్చే మొటిమలను వదిలించుకోవడానికి తులసి ఆకులను గ్రైండ్ చేసి,వేప ఆకుల పేస్ట్, పసుపు పొడి, గంధపు పొడిని కలిపి ప్యాక్ తయారు చేయాలి. ఈ ప్యాక్ ని మీ ముఖమంతా అప్లై చేసి కొన్ని నిమిషాల తర్వాత కడిగేయాలి. అలాగే అర టీస్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ తేనెతో ప్యాక్ తయారు చేయాలి. పసుపు సహజమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఇది మొటిమల చికాకును తగ్గించడానికి, చర్మాన్ని శాంత పరచడానికి సహాయపడుతుంది. అలాగే తేనె చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ ను మీ మొఖంపై 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచి తర్వాత కడిగేయాలి. మరో రెమెడీ విషయానికి వస్తే వెల్లుల్లి రెబ్బలను చూర్ణం చేసి కలబంద ఆయిల్ లో వేయవచ్చు. ఆ తర్వాత రెండు టేబుల్ స్పూన్ల పాలలో వెల్లుల్లి ప్యాక్ ను కలిపి ముఖానికి అప్లై చేసి పది నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తరువాత ముఖాన్ని గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మొటిమలతో పోరాడడానికి ఇది ఎంతో బాగా ఉపయోగపడుతుంది. తులసి ఆకుల పొడిని ఒక చెంచా ఓట్స్ పౌడర్, ఒక చెంచా పచ్చి పాలు కలిపి మిశ్రమాన్ని తయారు చేసుకోవచ్చు. దీనిని మొఖానికి అప్లై చేసి 15 నిమిషాలు అలాగే ఉంచి కడగాలి. జిడ్డు చర్మాన్ని సంరక్షించడానికి తులసితో ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. తులసి, వేప ఆకులను కలిపి రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని చర్మానికి బాగా పట్టించాలి. కాసేపు ఆరిన తర్వాత కడిగేస్తే చర్మం మృదువుగా ఉంటుంది. పైన చెప్పిన ఫేస్ ప్యాక్ లు ట్రై చేయడం వల్ల ఈజీగా మొటిమలు సమస్య నుంచి బయటపడవచ్చు అని చెబుతున్నారు.

## రాగిని ఆహారంలో చేర్చుకోవడం మంచిదేనా?



రాగి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన ఆహారం. ఇది ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు కలిగి ఉంటుంది. రాగి ఉపయోగించటం ద్వారా బరువు నియంత్రణ, ఎముకల బలవృద్ధి, చర్మ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం మెరుగుపడతాయి. ఉదయం రాగి మాల్ట్ తాగడం, రాగితో ఇడ్లీ, దోశలు, సంగటి వంటి ఆహారాలు తయారు చేసి తినడం వల్ల శరీరానికి మంచి ప్రయోజనాలు ఇస్తాయి. రాగిలో ఉన్న విటమిన్ %దీ%3 చర్మం ముడతలు పడకుండా రక్షిస్తుంది. అందమైన, ఆరోగ్యకరమైన జీవితం కోసం రాగిని ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. కరోనా తర్వాత ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ కాస్త ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవడం మొదలు పెట్టారు. ఈ సమయంలో ఆహార ఎంపిక కూడా చాలా ముఖ్యమైనది. మన శరీరానికి సరైన పోషకాలు అందించే ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. మన దేశంలో సిరి ధాన్యాలైన రాగి శరీరానికి మేలు చేసే అద్భుతమైన ఆహారం. ఈ రాగులతో చాలా రకాలు చేసుకోవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇందులో పుష్కలంగా ఉండే పోషకాలు శరీరానికి ఎంతో ఉపయోగకరమైనవి. రాగిలో ముఖ్యమైన పోషకాలు, ఖనిజాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఉదాహరణకు, రాగిలో 344 మిల్లీగ్రాములు కాల్షియం ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. అలాగే, రాగి పిండిలో 10 గ్రాముల ప్రోటీన్, 16.1 గ్రాముల ఫైబర్ కూడా ఉండడం వల్ల ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్, పోషకాలు అందిస్తుంది. ఇందులో ఐరన్ కూడా అధికంగా ఉండటం వల్ల ఎముకలకు బలాన్ని పెంచుతుంది.
ఉదయం ప్రతి ఒక్కరికీ టీ లేదా కాఫీ తాగడం ఒక అలవాటుగా మారింది. కానీ దీనికి బదులు ఆరోగ్యంగా ఉండటానికి రాగి మాల్ట్ తీసుకోవడం ఒక మంచి ఆలోచన. రాగి మాల్ట్‌లో ఉండే పోషకాలు శరీరానికి అవసరమైన ఐరన్ ని ఇస్తాయి. ఉదయం రాగి మాల్ట్ తీసుకుంటే, మీరు రోజంతా ఉత్సాహంగా ఉండిపోతారు.రాగి పిండితో అనేక రకాల ఆహారాలను తయారు చేయవచ్చు. ఉదాహరణకు, రాగి పిండితో ఇడ్లీలు, దోశలు, సంగటి, లడ్డూలు చేయవచ్చు. ఇవి ప్రతిరోజూ ఆహారంగా తీసుకుంటే చాలా మంచిది. ఈ ఆహారాలు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. మనం రాగి వంటి సిరి ధాన్యాలను ఆహారంలో చేర్చుకుంటే, ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొంచెం జాగ్రత్తగా ఆహారం తీసుకోవడం ద్వారా మన శరీరాన్ని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచవచ్చు. రాగి వంటకాలను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలు పొందవచ్చు.

## ప్రసవం తర్వాత రుతుక్రమం ఆలస్యం ఎందుకు?



కొంతమందికి 3 నెలల తర్వాత రుతుక్రమం ప్రారంభమవుతుంది , కొందరు 7-8 నెలల తర్వాత ప్రారంభమవుతుంది కాబట్టి ఇది వారి శారీరక , మానసిక స్థితిపై ఆధారపడి ఉంటుంది. అయితే ఇది కాకుండా, కొంతమంది తల్లులు ఋతుస్రావం లేదా ఋతుస్రావం ఆలస్యంగా ఎదుర్కొంటారు. దీనికి కారణం ఏమిటి? నిజంగా ప్రసవం తర్వాత రుతుక్రమం ఎప్పుడు రావాలి? నిపుణులు అందించిన సమాచారం ఇక్కడ ఉంది. సాధారణంగా స్త్రీకి జన్మనిచ్చిన తర్వాత పునర్జన్మ ఉంటుంది. ఆడపిల్ల పుడుతుందని చెప్పినట్లే తల్లీ బిడ్డకు కొత్త జీవితం. బిడ్డ పెరిగేకొద్దీ రుతుక్రమం మొదలవుతుంది కానీ అది అందరికీ ఒకేలా ఉండదు, కొందరికి పుట్టిన మూడు నెలల తర్వాత రుతుక్రమం మొదలవుతుంది, మరికొందరికి 7-8 నెలల తర్వాత ప్రారంభమవుతుంది కాబట్టి ఇది వారి శారీరక , మానసిక స్థితిపై ఆధారపడి ఉంటుంది. కానీ ఇది కాకుండా, కొంతమంది తల్లులు ఋతుస్రావం లేదా ఋతుస్రావం ఆలస్యంగా ఎదుర్కొంటారు. దీనికి కారణం ఏమిటి? నిజంగా ప్రసవం తర్వాత రుతుక్రమం ఎప్పుడు రావాలి? నిపుణులు అందించిన సమాచారం ఇక్కడ ఉంది. ఇది కాకుండా, డెలివరీ తర్వాత ఋతుస్రావం ఆలస్యం కావడానికి ఇక్కడ కారణాలు ఉన్నాయి. శరీర బరువు తగ్గడం: శరీరంలో తగినంత కొవ్వు లేకపోవడం హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది, తద్వారా ఋతుస్రావం ఆలస్యం అవుతుంది. అధిక బరువు: తక్కువ బరువు మాత్రమే కాదు, అధిక బరువు కూడా సమస్య. ఈ పెరిగిన బరువు హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ స్థాయిలను పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో, ఋతుస్రావం ఆలస్యం అవుతుంది.అధిక ఒత్తిడి: డెలివరీ తర్వాత శిశువును చూసుకోవడంలో శారీరక , మానసిక ఒత్తిడి హార్మోన్ల నియంత్రణకు ఆటంకం కలిగిస్తుంది.థైరాయిడ్ సమస్యలు: శరీరంలో థైరాయిడ్ అసమతుల్యత రుతుక్రమం ఆలస్యం కావడానికి దారితీస్తుంది.%ూజూూ% (పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్): డెలివరీ తర్వాత హార్మోన్ల అసమతుల్యత ఋతుస్రావం ఆలస్యం కావచ్చు. తల్లిపాలు: అధిక ప్రొలాక్టిన్ స్థాయిలు ఋతుస్రావం ఆలస్యం కావచ్చు. హార్మోన్ల అసమతుల్యత: డెలివరీ తర్వాత హార్మోన్ స్థాయిలలో మార్పు సంభవిస్తుంది, ఇది ఋతుస్రావం ఆలస్యం కావడానికి కారణాలలో ఒకటి.అషెర్మాన్ సింద్రోమ్: ప్రసవ సమయంలో గర్భాశయానికి గాయాలు ఆలస్యం ఋతుస్రావం కారణం కావచ్చు.పోషకాల లోపం: డెలివరీ తర్వాత శరీరంలో కనిపించే ఐరన్ , విటమిన్ డి లోపం ఋతు చక్రంలో ఆలస్యం అవుతుంది. ఇతర వ్యాధులు: మధుమేహం లేదా వివిధ ఔషధాల వినియోగం దీనికి కారణం కావచ్చు.

## బిజినెస్

### బంగారం కొనుగోలుదారులకు అలర్ట్



అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలకు తగ్గట్టుగా బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు ఉంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అనూహ్యంగా పడిపోతాయి. ఇంకోరోజు స్థిరంగా కొనసాగుతాయి. మరి మంగళవారం (జనవరి 21) బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం రండి. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది. ఇందుకు చాలా కారణాలున్నాయి. ఇక అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ హెచ్చులు, తగ్గులుంటాయి. ఒక రోజు ధరలు పెరిగితే.. మరో రోజు అనూహ్యంగా పడిపోతుంటాయి. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు స్వల్పంగా పెరిగాయి. మంగళవారం (20 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,510గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.81,240 గా ఉంది. ఇక వెండి ధరలు కూడా బంగారాన్నే అనుసరిస్తున్నాయి. ప్రస్తుం కిలో వెండి ధర రూ.96,400 లుగా ఉంది. మొత్తానికి బంగారంపై రూ.10 మేర పెరగగా, వెండిపై రూ.100 మేర ధర తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూడండి.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,540, 24 క్యారెట్ల ధర రూ.81,240 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,540, 24 క్యారెట్ల ధర రూ.81,240 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.74,660, 24 క్యారెట్ల ధర రూ.81,390 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.74,510, 24 క్యారెట్ల ధర రూ.81,240 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.74,510, 24 క్యారెట్లు రూ.81,240 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.74,510, 24 క్యారెట్ల ధర రూ.81,240 గా ఉంది.వెండి ధరలు..

### టవర్ ఏదైనా సెల్ సిగల్ పొందచ్చు



నెట్‌వర్క్ ఏదైనా 4జి మొబైల్ సేవలు పొందేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఫీచర్‌ను ప్రారంభించింది. డిజిటల్ భారత్ నిధి (డిబిఎన్) క్రింద ఏర్పాటు అయినటువంటి టవర్ల ద్వారా బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ కలిగిన ఏ వినియోగదారులు అయినా 4జి సేవలను పొందవచ్చు. ఈ సేవలను కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా లాంచనంగా ప్రారంభించారు. ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఫీచర్‌తో వినియోగదారులు ఇప్పుడు భాగస్వామ్య నెట్‌వర్క్‌లను వినియోగించుకుని అంతరాయం లేని మొబైల్ సేవలు పొందవచ్చని కేంద్రం పేర్కొంది. దీంతో గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో కనెక్టివిటీ అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఇందులో భాగంగా 4జి సేవలను అందించడానికి 35,400 గ్రామాలకు గాను దాదాపు 27,000 మొబైల్ టవర్‌లకు నిధులు సమకూర్చింది. ఈ విధానం విస్తతమైన కవరేజీని అందించడంలో భాగంగా అనవసరమైన మౌలిక సదుపాయాల కొరతను తగ్గిస్తుందని కేంద్రం పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 27,836 ప్రాంతాలను కవర్ చేస్తుందని మంత్రి సిందియా పేర్కొన్నారు. ఈ ఉమ్మడి ప్రయత్నం దేశవ్యాప్తంగా వినియోగదారులకు కనెక్టివిటీ అవకాశాలను పెంచుతుందన్నారు.

# రాణించిన సెంట్రల్ బ్యాంక్

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో 33 శాతం వృద్ధితో రూ.958.93 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.717.86 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.3151 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ3లో 12.31శాతం పెరిగి రూ.3,540 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు రూ.10,459.89 కోట్లకు తగ్గి.. 3.86 శాతంగా చోటు చేసుకున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 4.50 శాతం స్థూల నిరర్ధక ఆస్తులు నమోదయ్యాయి. క్రితం క్యూ3 నాటికి నికర నిరర్ధక ఆస్తులు 1.27 శాతం నుంచి 0.59 శాతానికి దిగివచ్చాయి. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం వ్యాపారం 8.31 శాతం పెరిగి రూ.6,68,686 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ3లో రూ.6,17,368 కోట్ల వ్యాపారం నమోదయ్యింది. బ్యాంక్ డిపాజిట్లు 5.34 శాతం పెరిగి రూ.3,97,907 కోట్లకు చేరగా.. అడ్వాన్సులు 12.99 శాతం వృద్ధితో రూ.2,70,779 కోట్లుగా నమోదయ్యాయి. ప్రయివేటు రంగంలోని ఐడిబిఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 31 శాతం వృద్ధితో రూ.1,908 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,458 కోట్ల లాభాలు నమోదు చేసింది.




ఇదే సమయంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.7,514.27 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ3లో రూ.8,564.92 కోట్లకు చేరింది. ఇదే సమయంలో బ్యాంక్ వడ్డీ ఆదాయం రూ.7,815.57 కోట్లకు పెరిగింది. 2023-24 ఇదే క్యూ3లో రూ.6,540.86 కోట్ల వడ్డీ ఆదాయం చోటు చేసుకుంది. 2023 డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.69 శాతంగా ఉండగా.. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 3.57 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో నికర నిరర్ధక ఆస్తులు 0.34 శాతం నుంచి 0.18 శాతానికి పరిమితమయ్యాయి.

# సేవింగ్స్ ఖాతాలో ఈ మొత్తంలో డిపాజిట్ చేస్తున్నారా?

చాలా మంది తమ పొదుపు ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేస్తుంటారు. అయితే పొదుపు ఖాతాకు నిబంధనలు ఉన్నాయి. పరిమితికి మించి లావాదేవీలు చేసినట్లయితే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసు రావచ్చు. అందుకు మీరు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. లేకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటారని గుర్తించుకోండి.. పొదుపు ఖాతాలో డబ్బులను డిపాజిట్ చేస్తుంటాము. కానీ ఇందులో కూడా ఓ పరిమితి ఉంది. మన ఖాతాలో ఈ పరిమితి కంటే ఎక్కువ డబ్బును డిపాజిట్ చేసుకుంటే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసు రావచ్చు. ఈ విషయం చాలా మందికి ఇప్పటికీ తెలియదు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాలో జమ చేసే మొత్తం రూ.10 లక్షలకు మించకూడదు. ఈ పరిమితి దాటితే ఆదాయపు పన్ను శాఖకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ాు ప్రకారం, ఖాతాదారుడు ఒక రోజులో రూ. 2 లక్షల లావాదేవీలు చేయవచ్చు. ఏదైనా లావాదేవీ ఆ మొత్తాన్ని మించి ఉంటే, అతను బ్యాంకుకు కారణాన్ని వివరించాలి. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు రూ.50వేలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే బ్యాంకుకు సమాచారం ఇవ్వాలి. ఇది కాకుండా, ఖాతాదారుడు తన పాన్ వివరాలను



కూడా అందించాలి. ఖాతాదారుడికి పాన్ లేకపోతే, అతను ఫారమ్ 60 లేదా 61ని సమర్పించాలి. అదే సమయంలో రూ. 10 లక్షల కంటే ఎక్కువ విలువైన లావాదేవీలను అధిక-విలువ లావాదేవీలుగా పరిగణిస్తారు. బ్యాంకు అటువంటి లావాదేవీల గురించి ఆదాయపు పన్ను శాఖకు సమాచారాన్ని అందిస్తుంది. చాలా సార్లు, కొన్ని కారణాల వల్ల పెద్ద లావాదేవీలు చేయాల్సి ఉంటుంది.

## రేపు భారత్-ఇంగ్లాండ్ టీ20 మ్యాచ్..

# అందరి దృష్టి షమీపైనే!

ఐదు మ్యాచుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత్-ఇంగ్లాండ్ మధ్య తొలి టీ20 మ్యాచ్ బుధవారం జరుగనున్నది. 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాత సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ దూరమైన విషయం తెలిసిందే. ఇటీవల దేశీయ క్రికెట్‌లో రాణించి ఫిట్‌నెస్ సాధించిన షమీ.. మళ్లీ జట్టులో చోటు సాధించాడు. రేపు జరుగబోయే టీ20లో అందరి షమీపైనే ఉన్నది.

**భారత్‌ను ఓడించడం కష్టమే..**

టీ20 ఫార్మాట్‌లో భారత్‌ను ఓడించడం అంత సులభమేమీ కాదు. అయితే, ఈ ఫార్మాట్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ రికార్డు మెరుగ్గా ఉన్నది. అగ్రశ్రేణి జట్లలో అత్యధిక విజయశాతం కలిగిన జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. 24 మ్యాచుల్లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 11 సార్లు గెలిచింది. విజయశాతం 45.80శాతం ఉన్నది. ఇతర జట్లతో పోలిస్తే అత్యధికం. అదే సమయంలో దక్షిణాఫ్రికార, న్యూజిలాండ్ విన్నింగ్ రేటు శాతం భారత్‌పై మెరుగ్గానే ఉంది. అయితే, ఏ జట్టయినా భారత్‌ను సొంత మైదానాల్లో ఓడించడం అంత తేలికైన విషయం కాదు. కొంతకాలంగా టీ20 భారత్ రికార్డు అజేయంగా ఉన్నది. ఇదిలా ఉండగా.. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో టీమిండియా అనేక చారిత్రాత్మక విజయాలను నమోదు చేసింది. టీ20ల్లో భారత్‌కు అచ్చివచ్చిన మైదానం. ఇప్పటి వరకు ఇక్కడ ఏడు ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడింది. ఇక్కడ ఇంగ్లాండ్‌తో ఆడిన ఏకైన టీ20లో మాత్రం ఇంగ్లాండ్‌పై ఓడిపోయింది. 2011లో ఆడిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఓడించింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టుకు ఇంగ్లాండ్‌ను ఓడించే అవకాశం వచ్చింది.

**ఓపెనింగ్ చేయనున్న సంజు శాంసన్, అభిషేక్ శర్మ**

గత టీ20 వరల్డ్ కప్‌ని టీమిండియా కైవసం చేసుకున్నది. ఆ తర్వాత ఈ ఫార్మాట్‌లో జట్టులో చాలా మార్పులే వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. శుభ్‌మాన్ గిల్‌కు సైతం ఛాన్స్ ఇవ్వకపోవడంతో టాప్ ఆర్డర్‌లో భారీగా మార్పులు చోటు చేసుకున్నాయి. సంజు శాంసన్, అభిషేక్ శర్మ గత కొన్ని సిరీస్‌ల నుంచి ఓపెనింగ్ చేస్తూ వస్తున్నారు. ఇదే జోడీ




ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనూ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే ఛాన్స్ ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ మూడు, నాలులో ప్లేసుల్లో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. బ్యాటింగ్ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ స్పష్టంగా ఉంది.

**స్పిన్నర్లలో వరుణ్‌కు ఛాన్స్..**

అయితే, బౌలింగ్ విషయం టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఇబ్బందికరంగా మారుతున్నది. షమీతో పాటు అర్ష్‌దీప్ బౌలింగ్ బాధ్యతలు తీసుకోనున్నారు. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ స్పిన్నర్లు. కోల్‌కతా పిచ్‌పై వరుణ్ రాణించే అవకాశం ఉండడంతో రవి బిష్ణోయ్ ప్లేస్‌లో వరుణ్‌కు చాన్స్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. మీడియం పేస్ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న వాషింగ్టన్ సుందర్ స్థానంలో నితీశ్‌రెడ్డి తుదిజట్టులో ఆడే ఛాన్స్ ఉంది. నితీష్‌ను తీసుకుంటే షమీ, అర్ష్‌దీప్, హార్దిక్ పాండ్యా రూపంలో జట్టులో నలుగురు ఫాస్ట్ బౌలర్లు ఉంటారు. అక్షర్, వరుణ్ స్పిన్ విభాగం బాధ్యతలు తీసుకుంటారు. హార్దిక్, అక్షర్, నితీశ్ ముగ్గురు ఆల్‌రౌండ్లు కాగా.. లోయర్ ఆర్డర్‌లో సహకారం అందిస్తారు. నితీశ్‌రెడ్డి ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలోనూ తనను తాను నిరూపించుకున్నాడు.

**భారత జట్టు ప్లేయింగ్-11 (అంచనా)**

సంజు సామ్సన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రింకు సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి.

**ఇంగ్లాండ్ జట్టు ప్లేయింగ్-11 (అంచనా)**

బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్ (వైస్-కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

## స్పోర్ట్స్

### వుమెన్స్ వరల్డ్ కప్‌లో సంచలనం..
### హ్యాట్రిక్‌తో చరిత్ర సృష్టించిన వైష్ణవి శర్మ!





వుమెన్స్ అండర్-19 ప్రపంచకప్‌లో టీమిండియా బౌలర్ వైష్ణవి శర్మ చరిత్ర సృష్టించింది. మలేషియాతో జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లు వైష్ణవి అత్యద్భుతంగా బౌలింగ్ చేసింది. నాలుగు ఓవర్లు వేసిన వైష్ణవి ఐదు పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టింది. ఓ మెయిడెన్ ఓవర్ ఉండడం విశేషం. మ్యాచ్ 14వ ఓవర్లలో వరుసగా మూడు వికెట్ల పడగొట్టి హ్యాట్రిక్ నమోదు చేసింది. 14వ ఓవర్‌లో వైష్ణవి రెండో బంతికి నూర్ ఎన్ బింటి రోస్లాన్ (3)ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసింది. ఆ తర్వాతి బంతికి నూర్ ఇస్మా డానియా (0)ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి పెవిలియన్‌కు పంపించింది. ఆ తర్వాత అదే ఓవర్‌లో నాలుగో బంతికి సితి నజ్వా (0) అవుట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేసింది. మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా.. మొత్తంగా మూడో బౌలర్‌గా వైష్ణవి రికార్డులకెక్కింది. ఈ టోర్నమెంట్ చరిత్రలోనే అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేసింది.

**టీమిండియాకు భారీ విజయం..**


వైష్ణవి బాల్‌తో రాణించడంతో మలేషియాపై భారత్ పది వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. అండర్-19 వరల్డ్ కప్‌లో ఇది భారత్‌కు వరుసగా రెండో విజయం. ఇంతకు ముందు వెస్టిండీస్‌పై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇక మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వైష్ణవి, ఆయుషి శుక్లా ధాటికి మలేషియా జట్టు 14.3 ఓవర్లలోనే 31 పరుగులకు కుప్పకూలింది. మలేషియా ఇన్నింగ్స్‌లో ఎవరూ రెండంకెల స్కోర్‌ను చేరుకోలేకపోయారు. వికెట్ కీపర్ నూర్ అలియా హైరున్, హుస్నా చెరో ఐదు పరుగులు చేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. వైష్ణవి నాలుగు ఐదు వికెట్లు తీయగా.. ఆయుషి శుక్లాకు మూడు వికెట్లు దక్కాయి. జోషిత వీజే ఒక వికెట్ తీసింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోకుండా 2.5 ఓవర్లలో 32 పరుగులు చేసింది. ఓపెనర్ జీ త్రిసా 27 పరుగులతే అజేయంగా నిలువగా.. జీ కమలిని నాలుగు పరుగులు చేసింది.

# సన్నీడియోల్-గోపీచంద్ మూవీ కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు !




టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## ఏసుబాయిగా రష్మిక మందన్నా..





పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆ రెండు క్షణాలకే భయపడతాను..



మాధవన్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఆయన నటించిన 'హిసాబ్ బరాబర్' (జీ5 వేదికగా విడుదల సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. తను నటించిన సినిమా రిలీజ్ అవుతుందంటే ఇప్పటికీ ఎంతో భయపడతానని అన్నారు. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు. ఇదే వేదికపై ఓటీటీల (%ూు వీశీజఱవం%) గురించి మాట్లాడారు."ఒక్కోసారి కథ ఆధారంగా నిడివి ఎక్కువ ఉన్న కంటెంట్ చేయాల్సి వస్తుంది. వాటిని థియేటర్‌లో విడుదల చేయలేం. ఇప్పటివరకు ఓటీటీలో వచ్చిన నా ప్రాజెక్టలన్నీ మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి. కొని సిరీస్‌లు అయితే ఎనిమిది ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి. అలాంటి కథను తగ్గించి థియేటర్‌లో విడుదల చేయలేం కదా.. ఇప్పుడు 'హిసాబ్ బరాబర్' కూడా అలాంటి కథే. అందుకే ఓటీటీలో విడుదల చేస్తున్నాం" అని అన్నారు. మాధవన్ హీరోగా అశ్వినీధీర్ తెరకెక్కించిన చిత్రం 'హిసాబ్ బరాబర్'. ఇందులో ఆయన నిజాయితీ గల టికెట్ కలెక్టర్ పాత్రలో నటించారు. ఈ నెల 24 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది.

## నాగ చైతన్య నెక్స్ట్ సినిమా.. విలన్ ఫిక్స్



నాగచైతన్య 'తండేల్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. ఆ తరవాత కార్తీక్ దండు సినిమా మొదలు కానుంది. 'విరూపాక్ష'తో అందరి దృష్టినీ తన వైపు తిప్పుకొన్నారు కార్తీక్ ఇప్పుడు నాగచైతన్య కోసం ఓ థ్రిల్లర్ కథ సిద్ధం చేసుకొన్నారు. ఆర్టిస్టులు, టెక్నికల్ టీమ్ సెలక్షన్‌లో చిత్రం బృందం బిజీగా ఉంది. కథానాయికగా చాలా పేర్లు వినిపిస్తున్నాయి. పూజా హెగ్డే, శ్రీ లీల , మీనాక్షి చౌదరి ఇలా చాలా పేర్లే వినిపిస్తున్నాయి. మీనాక్షి లేదంటే.. శ్రీలీల ఖరారు కావొచ్చని తెలుస్తోంది. అలాగే టైటిల్ విషయంలోనూ చర్చ జరుగుతోంది. 'వృష కర్మ' అనే పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తాజాగా విలన్ కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈసారి చైతూ కోసం బాలీవుడ్ విలన్ ని రంగంలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పర్ష్ శ్రీవాత్సవ ఇప్పుడు చైతూతో ఢీకొట్టతున్నాడు. 'బాలికా వధూ" సీరియల్‌తో బాలీవుడ్ దృష్టిని ఆకట్టుకొన్నాడు శ్రీవాత్సవ. ఆ తరవాత 'లా పతా లేడీస్'తో ప్రేక్షకులకి' మరింత దగ్గరయ్యాడు. తనకు దక్షిణాదిన ఇదే తొలి సినిమా. త్వరలోనే లుక్ టెస్ట్ కూడా జరగబోతోంది. విలన్ పాత్ర రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా ఉండబోతోందని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు ఇన్ సైడ్ వర్గాల టాక్. త్వరలో పూర్తి వివరాలు బయటకు వస్తాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com